www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 148 | శుక్రవారం 19, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






2 లో..

## స్వామిగౌడ్, ప్రకాశ్ గౌడ్‌లతో పొన్నం చర్చలు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేరికలపై దృష్టి పెట్టింది. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ను పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ లో స్వామిగౌడ్ నివాసానికి వెళ్లారు. స్వామిగౌడ్‌తో పాటు కుటుంసభ్యులతో చర్చించారని తెలుస్తోంది.



2 లో..

## కోలుకుంటున్నతమ్మినేని.. ఆస్పత్రిలో పరామర్శించిన భట్టి

హైదరాబాద్ ఏఐజి దవాఖానలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం పరామర్శించారు. గుండెపోటుతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తమ్మినేని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ జిల్లాశాఖల అధ్యక్షులు హాజరయ్యారు.

# రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు

- ఇదే తన స్వప్నమన్న సిఎం రేవంత్
- దావోస్ సదస్సులో మాట్లాడిన సిఎం
- టాటా గ్రూపుతో స్కిల్ సెంటర్లపై ఒప్పందం



వివరాలు 5 లో..

రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.



# 420 హామీలను ఎప్పుడూ గుర్తు చేయాలి

- దావోస్ సాక్షిగా సిఎం అదానీతో అలయ్ బలయ్
- ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు
- బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు.. ఆస్తులు సృష్టించింది
- బంగారు పల్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు

వార్త 2లో



## ముందు చేనేతపై 5 శాతం జిఎస్టీ ఎత్తేయండి

### బండి సంజయ్‌కు మంత్రి పొన్నం కౌంటర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సిఎం రేవంత్‌కు రాసిన లేఖపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్ చేశారు. అలాగే సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాసారు. దీనిపై మంత్రి ట్వీట్ చేస్తూ...మీ మొసలి కన్నీరు ఆపి.. ముందు మీ బాధ్యత నెరవేర్చి చేనేత కార్మికుల భారాన్ని తగ్గించాలన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని కేంద్రంతో రద్దు చేయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత బోర్డును పునరుద్ధరించాలి.. చేనేత కార్మికుల భీమాను, రాయితీలను తిరిగి ప్రారంభించాలి.. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.. మల్లా ఆడలేక పాత గజ్జెలు అంటే ఎలా?.. ఎవరి సలహాలు.. అవసరం లేకుండా.. నరులకు నాగరికత నేర్పిన చేనేతను ఆదుకుని తీరుతాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. రామ మందిర ప్రాణ ప్రతిష్టని రాజకీయం చేయొద్దన్నారు. అక్షింతలను రేషన్ బియ్యం అనే వారికి వాటి ప్రాముఖ్యత, పవిత్రత తెలియదన్నారు.



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### రామప్రతిష్ట సందర్భంగా 22న సెలవు మంజూరు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని జనవరి 22న ఈ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించేందుకు అనుగుణంగా సెలవు మంజూరు చేసింది. ఆ రోజు ఉద్యోగులకు సగం పని దినాన్ని వర్తింపచేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీన్ని ధృవీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ సన్నాహాల గురించి మంత్రుల వద్ద ఫీడ్‌బ్యాక్ తీసుకున్నట్లు తెలిసింది.

## మైనర్ కారు నడిపినందుకు తల్లిదండ్రులపై కేసు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో డివైడర్ ను కారు ఢీకొట్టడంతో మైనర్ తో సహా తల్లిదండ్రులపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డు పక్కన డివైడర్ ను కీయా కారు ఢీకొట్టింది. ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన వ్యాపారి కుమారుడు కారు డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.



వివరాలు 2 లో..

## గజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించేందుకు కుట్ర

- కాంగ్రెస్, బిజెపిలు పోటీపోటీగా కుట్రలు
- అయినా ప్రజలు కెసిఆర్ వెంటే నడిచారు
- గజ్వేల్ బిఆర్ఎస్ కృతజ్ఞతా సభలో హరీష్ రావు



## ఎన్టీఆర్ కలలను నిజం చేద్దాం

### రామరాజ్య స్థాపనకు ప్రజలంతా కలసిరావాలి

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నివాళి

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ కలను నిజం చేయడమే తెలుగు ప్రజల కర్తవ్యం కావాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి బాబు నివాళులర్పించారు.

## వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు గర్వకారణం

వార్త 2లో

## అయోధ్య ప్రారంభోత్సవం సందర్భంగా మోదీ దినచర్య ఇదే

ఢిల్లీ: అక్షిత ప్రతినిధి :

అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అనుస్థాన్ (ప్రత్యేక జపం) పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనవరి 12 నుంచి కఠిన నియమాలను ఆచరిస్తు న్నారు. అనుస్థాన్ నియమాలను అనుసరిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. "అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం. ఆరోజు చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవబోతోంది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నా సమక్షంలో జరగడం.. భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చడానికి భగవంతుడు నన్ను పుట్టించినట్లుగా భావిస్తున్నాను. అందుకే కఠినమైన అనుస్థాన్ నియమాలను అనుసరిస్తున్నాను. ఈ ఘట్టం నన్ను ఎంతో భావోద్వేగానికి గురి చేస్తోంది. నా జీవితంలో తొలిసారి ఇలాంటి అనుభూతి పొందుతున్నాను. అయోధ్య ప్రాణ ప్రతిష్టాపనోత్సవం ప్రపంచమంతటికీ పవిత్రమైన సందర్భం" అని ప్రధాని మోదీ తెలిపారు.



# స్వామిగౌడ్, ప్రకాశ్ గౌడ్‌లతో పొన్నం చర్చలు

### కాంగ్రెస్‌లో చేరాలని కోరినట్లు సమాచారం

### నేరుగా ఇంటికి వెళ్లి చర్చించినట్లు ప్రచారం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేరికలపై దృష్టి పెట్టింది. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ను పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ లో స్వామిగౌడ్ నివాసానికి వెళ్లారు. స్వామిగౌడ్‌తో పాటు కుటుంసభ్యులతో చర్చించారని తెలుస్తోంది. పార్టీలో చేరిక ఆహ్వానంపై స్వామిగౌడ్ ఎలా స్పందించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనూ చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది.టీఎన్జీవో నాయకుడుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వామిగౌడ్.. బీఆర్ఎస్ తో తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టారు. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసన మండలికి ఎన్నికయ్యారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత శాసన మండలి తొలి చైర్మన్ గా ఆయనకు కీలక పదవి అప్పగించారు.గతేడాది ఏప్రిల్‌లో శాసనమండలి సభ్యుడిగా, మండలి చైర్మన్‌గా పదవీ కాల పరిమితి పూర్తి చేసుకున్న స్వామిగౌడ్ కొంతకాలంగా టీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో అంతగా కనిపించట్లేదు. గతంలో గవర్నర్ కోటాలో శాసనమండలికి నామినేట్ అయిన స్వామిగౌడ్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ స్థానం నుంచి టీఆర్ఎస్ టికెట్ ఆశించారు. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీకి ఆసక్తి చూపినా అవకాశం లభించలేదు. ఏదేని ముఖ్యమైన కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఆశించినా పార్టీ అధిష్టానం నుంచి స్పందన లేకపోవడంతో స్వామిగౌడ్ అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో 2020లో ఆయన బీఆర్ఎస్ ని వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు. అయితే అక్కడ కూడా ఆయన ఉండలేక తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత స్వామిగౌడ్ తన రాజకీయ భవిష్యత్ గురించి పునరాలోచించారు. పొన్నం ప్రభాకర్ ఆహ్వానంతో కాంగ్రెస్ లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.రేవంత్ రెడ్డితో స్వామిగౌడ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. గతంలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డిని పొగిడారు. 'బడుగు, బలహీన వర్గాలకు రేవంత్‌రెడ్డి బలమైన వెన్నుపూస, చేతికర్రగా మారారు. తెల్లబట్టల నేతలకు అమ్ముడుపోవద్దని అంటూ రేవంత్‌రెడ్డిపై ప్రశంసలు కురిపించారు. 'తెలంగాణ ఉద్యమంలో స్వామిగౌడ్ అన్న పాత్ర ఎవరూ కాదనలేనిది. సమైఖ్య పాలనలో ఆయనపై దాడిచేసిన అధికారులకు కీలక బాధ్యతలిచ్చారు. తెలంగాణ బడుగు, బలహీనవర్గాల బిడ్డను గుర్తింపులేకుండా పక్కనపెట్టారు'అని రేవంత్‌రెడ్డి కూడా ప్రశంసించారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. అంతే కాదు..రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా కూడా లేరు. అందుకే కాంగ్రెస్‌లో చేరకుండా బీజేపీలో చేరారు. ఇప్పుడు రేవంత్ కూడా ఆహ్వానించే అవకాశం ఉంది.. ఉద్యమకారులకు గుర్తింపునిస్తామని రేవంత్ చెబుతున్నారు కాబట్టి పార్టీలో చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# కోలుకుంటున్న తమ్మినేని..ఆస్పత్రిలో పరామర్శించిన భట్టి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ ఏఐజి దవాఖానలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం పరామర్శించారు. గుండెపోటుతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తమ్మినేని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీరభద్రం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ అజ్మతుల్లా, తదితరులు ఉన్నారు. కాగా, తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం నిలకడగా ఉన్నదని, ప్రాథమికంగా అందిస్తున్న చికిత్సకు ఆయన స్పందిస్తున్నారని ఏఐజీ వైద్యులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నెల 16న అనారోగ్యంతో ఆయన ఏఐజీలో చేరిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్యబృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని, మరో 24 నుంచి 48 గంటలు అత్యంత కీలకమని, అప్పటివరకు వైద్య బృందం నిరంతరం పర్యవేక్షించడంతో పాటు వెంటిలేషన్‌తో కూడిన చికిత్స అందించడం జరుగుతుందని వెల్లడించారు.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### రామప్రతిష్ట సందర్భంగా 22న సెలవు మంజూరు

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం గురువారంశుభవార్త అందించింది. అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని జనవరి 22న ఈ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించేందుకు అనుగుణంగా సెలవు మంజూరు చేసింది. ఆ రోజు ఉద్యోగులకు సగం పని దినాన్ని వర్తింపచేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీన్ని ధృవీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ సన్నాహాల గురించి మంత్రుల వద్ద ఫీడ్‌బ్యాక్ తీసుకున్నట్లు తెలిసింది. మంత్రుల ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి పేదలకు భోజనం పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవాలని కోరారు. 22 వ తేదీ తరువాత ఆయా నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ప్రజలకు అయోధ్యను ఉచితంగా చూపించాలని ప్రధాని సూచించారు. వారితో కలిసి ప్రజాప్రతినిధులు రాములోరిని దర్శించుకోవాలన్నారు. ఇండియా కూటమికి చెందిన నేతలు రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకాబోమని ఇదివరకే తెలిపారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బీజేపీ రాజకీయం చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్సీపీ అధినేత శరద్ పవార్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉంటామన్నారు.

# కేసులు పెట్టి జైలుకు పంపుతారేమో

### అందుకు సిద్ధంగా ఉన్నానన్న గండ్ర

వరంగల్, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతారేమో..అందుకు సిద్ధంగా ఉన్నాననిబీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తారేమో అని, జైలుకు వెళ్లేందుకు సిద్ధం అని అన్నారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన గండ్ర వెంకట రమణ.. పోలీసులు నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఏది చెబితే అది చేయడం సబబు కాదన్నారు. తనపై, తన కుటుంబ సభ్యులపై ఒక రౌడీ షీటర్‌తో ప్రైవేట్ ఫిర్యాదు ఇప్పించి కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. ఆలయం కడితే స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులపై హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్ అండ్ బీ అతిథి గృహం, ఆలయం అన్నీ ఒకే సర్వే నెంబర్‌లో ఉన్నాయని వెంకట రమణారెడ్డి వివరించారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన తనపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గుడిని ఆనుకునే ఆలయ అవసరాల కోసం కాంప్లెక్స్ కట్టామన్నారు. అది ఆలయం ఆస్తి తప్ప తన సొంత ఆస్తి కాదని అన్నారు.

# 420 హామీలను ఎప్పుడూ గుర్తు చేయాలి

### దావోస్ సాక్షిగా సిఎం

### అదానీతో అలయ్ బలయ్

### ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు

### బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు.. ఆస్తులు సృష్టించింది

### బంగారు పల్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించింది

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ జిల్లాశాఖల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మొన్నటి వరకు ప్రధాని, అదానీ ఒకటే అని రేవంత్‌రెడ్డి మాట్లాడారని, ఇవాళ దావోస్ సాక్షిగా అదానీతో అలయ్ బలయ్ చేసుకున్నారన్నారు. బీజేపీ ఆదేశాల మేరకు అదానీతో రేవంత్‌రెడ్డి కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని, కాంగ్రెస్ 420 హామీలను ప్రజలకు ఎప్పుడూ గుర్తు చేయాలన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు.. ఆస్తులు సృష్టించిందన్నారు. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించామన్నారు.

# గజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించేందుకు కుట్ర

### కాంగ్రెస్, బిజెపిలు పోటీపోటీగా కుట్రలు

### అయినా ప్రజలు కెసిఆర్ వెంటే నడిచారు

### గజ్వేల్ బిఆర్ఎస్ కృతజ్ఞతా సభలో హరీష్ రావు



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

మొన్నటి ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు కూడబలుక్కుని పని చేశాయని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కులాలు, మతాలు చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. అయినా కూడా ఎంతో అద్భుతంగా పని చేసి కేసీఆర్ గెలుపు కోసం కృషి చేశారన్నారు.ఈ విజయం బీఆర్ఎస్ కార్యకర్తలదేనని అన్నారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఈ విజయం కార్యకర్తలదేనని.. అందరి కష్టమన్నారు. శ్రేణులకు కృతజ్ఞతలు చెప్పేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభ గురువారం జరిగింది. కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేతపై 154 నామినేషన్లు వేశారని.. అనేక కుట్రలు.. విత్ డ్రా తర్వాత 47 నామినేషన్లు మిగిలాయన్నారు. నాలుగు మిషన్ల ఏర్పాటుతో కొందరు గందరగోళానికి గురయ్యారన్నారు. కారు గుర్తుకు పడాల్సిన ఓట్లు వేరే గుర్తులకు పడ్డాయన్నారు. ఇన్ని కుట్రలు జరిగినా కేసీఆర్ 45వేల మెజారిటీతో గెలిపించి.. మూడోసారి గెలుపు అందించారన్నారు. గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధి ఎంతో జరిగిందని.. మొన్న జరిగిన అసెంబ్లీలో గజ్వేల్‌పై అక్కసు కాంగ్రెస్ వెళ్లగక్కిందని విమర్శించారు. కేసీఆర్ ఇక్కడికి వచ్చాక తాగు, సాగునీటి సమస్య లేదన్నారు. కేసులు తగ్గాయని.. కుట్రలు తగ్గాయన్నారు. గత చరిత్రను బీఆర్ఎస్ తిరగరాసిందన్నారు. ఒక్కనాడు కాంగ్రెస్ నాయకులపై కేసుకు పెట్టలేదన్నారు. గజ్వేల్ ఎలా బాగు చేయాలి అని నిరంతరం కేసీఆర్ ఆలోచించారన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి నెల రోజుకు కాలేదని.. బెదిరింపులకు పాల్పడుతూ కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్ గజ్వేల్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ వాళ్లు కేసులు, కుట్రలతో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అన్నారని.. రూ.4వేలకు పింఛన్లు పెంచుతామన్నారని.. కరెంట్ బిల్లు కట్టొద్దు అన్నారన్నారు. రైతుబంధు పెంచుతాం అన్నారని.. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామనన్నారని.. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పుడు చేతులెత్తేశారన్నారు. ప్రగతి భవన్‌లో 250 గదులున్నాయని.. బంగారు బాత్ రూములు ఉన్నాయని ఆరోపణలు చేశారని.. అక్కడ ఉంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి వాస్తవాలు చెప్పాలన్నారు. బీజేపీతో కొట్లాడతం అని దోస్తీ చేస్తున్నది ఎవరని ప్రశ్నించారు. బండి సంజయ్, అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌ను ఓడగొట్టింది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. ఈ దేశం అదానీ, అంబానీల చేతుల్లో ఉందని.. అదానీ అవినీతి వెనుక ప్రధాని ఉన్నారని.. ఈ ఇద్దరి చేతుల్లో 500 కంపెనీలు ఉన్నాయని రాహుల్ గాంధీ అంటున్నారని.. రేవంత్ రెడ్డి, అదానీ కలిసి హగ్‌లు, షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటున్నారన్నారు. ఇందులో రాహుల్ కరెక్టా, రేవంత్ కరెక్టా..? అంటూ ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వబోమంటే బీజేపీ కాంగ్రెస్ వాళ్లు ఎందుకు కొట్లాడం లేదని నిలదీశారు. మెడలు వంచుతామని చెప్పిన కాంగ్రెస్ వాళ్లు, బీజేపీ కేంద్రమంత్రుల మెడలో నేడు పూలదండలు వేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎవరితో కుమ్మక్కయ్యారో తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్న దన్నారు. కేటీఆర్ దావోస్ వెళ్లి పెట్టుబడులు తీసుకువస్తే దండగా అన్నారని.. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అక్కడికి వెళ్లడం వేస్ట్ అన్నారని.. మరి ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సైతం దావోస్ వెళ్లారని.. దానిపై ఏం సమాధానం చెబుతారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు.

# హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా ఉంది

### కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హంతకులే సంతాప సభ పెట్టినట్టుగా ఉందంటూ కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లను పనుల పేరుతో సస్పెన్షన్‌ల పేరుతో వేధించింది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పుడు మళ్లీ ఆత్మీయ సమ్మేళనలా పేరుతో రాజకీయాలకు తెరలేపితే మిమ్మల్ని ఎవరూ నమ్మరు కేటీఆర్ అంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటరిచ్చారు. 10 సంవత్సరాల మీ పాలనలో సర్పంచ్‌లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నది నిజం కాదా? అని కేటీఆర్‌ను మంత్రి ప్రశ్నించారు.మీ హయాంలో సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.1100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 20 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మంగళవారం సిరిసిల్లలోని బీఆర్ఎస్ ఆఫీస్‌లో నిర్వహించిన జిల్లా సర్పంచుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కరోనా కారణంగా సర్పంచులకు బిల్లులు చెల్లించలేక పోయాం. వాటిని ఈ సర్కారు ఇస్తుందని ఆశిస్తున్నాం. లేదంటే మీ తరఫున గొంతు విప్పడానికి నేను సిద్ధంగా ఉంటా అని అన్నారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. కాగా సర్పంచుల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. తమ హయాంలో 1,858 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, కొత్తగా 9,355 గ్రామ పంచాయతీ సెక్రటరీలను నియమించారని తెలిపారు. అలాగే స్థానిక సంస్థల అభివృద్ధి కోసం నూతనంగా అడిషనల్ కలెక్టర్ పోస్ట్‌ను కూడా సృష్టించామని చెప్పుకొచ్చారు. దీనికి మంత్రి పొన్నం ఘాటుగా స్పందించారు. అధికారంలో ఉండగా నిర్లక్ష్యంగా, అహంకారపూరితంగా వ్యవహరించి ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# దళితబంధు కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకాన్ని కొనసాగిస్తూ నిధులను విడుదల చేయాలని కొందరు కోరుతున్నారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఎక్కి దళిత బంధు లబ్దిదారులు ఆందోళన చేపట్టారు. మంత్రి సీతక్క, కలెక్టర్ రావాలని డిమాండ్ చేశారు. దళితులు ఆర్థికంగా ఎదిగే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని ఆలోచన చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితులను ఉద్దేశించి ప్రవేశపెట్టిన పథకానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగించి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. దీంతో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

# ఎన్టీఆర్ కలలను నిజం చేద్దాం

### రామరాజ్య స్థాపనకు ప్రజలంతా కలసిరావాలి

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నివాళి

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ కలను నిజం చేయడమే తెలుగు ప్రజల కర్తవ్యం కావాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి బాబు నివాళులర్పించారు. రామరాజ్య స్థాపనకు ఎన్‌టిఆర్ స్ఫూర్తిగా మనందరం కదలాలన్నారు. తెలుగు ప్రజలారా రండి అంటూ.. ఆనాటి రామన్న రాజ్యం తిరిగి సాధించుకుందామని, దేశంలో సంక్షేమ పాలనకు ఎన్‌టిఆర్ ఆధ్యుడు అని బాబు ప్రశంసించారు. ఒకే ఒక జీవితం రెండు తిరుగులేని చరిత్రలు ఉన్నాయని కొనియాడారు. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చారని మెచ్చుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా అందరం కదిలి తిరిగి రామరాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతలతో తెలుగునేల అల్లాడుతోందని, ఎన్టీఆర్ ఆనాడు 'తెలుగుదేశం పిలుస్తోంది. రా... కదలిరా!' అని ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకొని 'రా... కదలిరా!' కార్యక్రమానికి పిలుపునిచ్చానని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు ప్రజలరా! రండి... ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పించుదాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు కొనియాడారు. ఒకే ఒక జీవితం... రెండు తిరుగులేని చరిత్రలు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారక రామారావు. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది... తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్. పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాల ని చంద్రబాబు పేర్కొన్నారు.

# వింగ్స్ ఇండియా హైదరాబాద్‌కు గర్వకారణం

### అమెరికాకు నేరుగా విమానాలు నడపాలి

### జ్యోతిరాదిత్యకు మంత్రి కోమటిరెడ్డి వినతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 'వింగ్స్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమవనున్న నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి యూఎస్‌ఏకు నేరుగా వారంలో కనీసం మూడుసార్లు విమానం వేయాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామన్నారు. ఎయిర్ అంబులెన్స్‌లు ఎక్కువగా హైదరాబాద్‌కు వస్తున్నాయని, డ్రోన్ పైలెట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, అత్యవసరాలకు, శాంతిభద్రతల కోసం డ్రోన్లు వినియోగిస్తున్నా మని, రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందని, ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నుంచి హైద్రాబాద్ మహానగరంలో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' మొదలు అయ్యింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 తో పాటు అనేక విమానాలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈనెల 21వ తేదీ వరకు జరిగే ఈవెంట్‌లో దేశ విదేశాలకు చెందిన ఏరోప్లేన్స్ కనువిందు చేస్తాయి. ఈ ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# నాకు రెండవసారి రాజకీయ పునర్జన్మ ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే...

## ఎల్.బి .నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి

తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటిచెప్పిన మహెూన్నత శక్తి నందమూరి తారకరామారావు వర్దంతి సందర్భంగా గురువారం లింగోజిగూడా డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ నందు వారి యొక్క చిత్రపటానికి మరియు వనస్థలిపురం ఎన్.టీ.ఆర్. చౌరస్తా వద్ద ఉన్న వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో(2018) నాకు రెండవ సారి ఎమ్మెల్యే టిక్కెట్ రావడానికి తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం వల్లే రెండవ సారి ఎమ్మెల్యే కావడం జరిగింది అని తెలిపారు. రెండవసారి రాజకీయ పునర్జన్మ ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే అని అన్నారు . ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయనంద్ , లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, చిత్తలూరి వెంకటేశ్వర్లు, ఆనంతుల రాజిరెడ్డి, చింతల రవి, వరప్రసాద్ రెడ్డి, బొడ భిక్షపతి ,మధు సాగర్,అనిల్ చౌదరి,నర్రె శ్రీనివాస్, తిలక్,భాస్కర్ ,ఇంద్రజి, లక్మి ప్రసన్న, సత్యనారాయణ, పార్వతి, టీంకు ,శ్రీధర్, శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, అనురాధ,ప్రవీణ్,కుమార్,రాజేష్ ,ప్రసాద్, చందు ,శ్రీకాంత్, వెంకటేశ్వరరావు,రంగయ్య చౌదరి,ఆశిష్,సరళ మరియు నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తమ్మినేని కి మంత్రి పొంగులేటి పరామర్శ



ఖమ్మం/అక్షిత బ్యూరో :

లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పరామర్శించిన తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా కృషి చేయాలని డాక్టర్లకు సూచించారు.మంత్రి పొంగులేటి వెంట ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు తదితరులు ఉన్నారు.

## బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

కొడారి వెంకటేష్. సామాజిక కార్యకర్త

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచిగా విశిష్ట సేవలందించిన బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ 1982 నుండి 1987 వరకు బెజ్జంకి వెంకట



నర్సింహారెడ్డి గ్రామానికి సర్పంచిగా సేవలందించి, పాఠశాల నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టిన గొప్ప సేవాతత్పరుడని ఆయన అన్నారు. తాగునీటి కోసం బోర్లు వేయించడమే కాకుండా, బస్వాపూర్ నుండి ముత్తిరెడ్డిగూడెం వరకు మట్టిరోడ్డు నిర్మాణం లాంటి అభివృద్ధి పనులు వెంకట నర్సింహారెడ్డి కాలంలోనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. బస్వాపూర్ గ్రామంలో పాఠశాల నిర్మాణం కోసం కొంత స్థలాన్ని దానం చేసిన వెంకట నర్సింహారెడ్డి సేవలు చిరకాలం నిలిచిపోతాయని ఆయన అన్నారు. గ్రామాన్ని ఎవరు అభివృద్ధి చేసినా, అభివృద్ధికి సహకరించినా వారి సేవలను భవిష్యత్తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్థంతి కార్యక్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్, అంగన్వాడీ కార్యకర్తలు అన్నంపట్ల రేణుక, షాహీనాబేగం, బాగ్యమ్మ, బాలమణి, గ్రామస్థులు మచ్చ ఎల్లేష్, ఉడుత బాలయ్య, ముదిగొండ వెంకటయ్య, ఉడుత వెంకటేష్, కళ్ళెం సుష్మా, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రమాదాలకు 90% మానవ తప్పిదాలే కారణం

### ప్రాణాలను కాపాడుకోండి ఎదుటివారి ప్రాణాలను కాపాడండి

### -వైరాలో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంవీఐ శంకర్ నాయక్



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ప్రపంచంలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన 90% మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శంకర్ నాయక్ అన్నారు. గురువారం ఖమ్మంజిల్లా వైరాలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆయన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు.కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీటు బెల్టును వాడాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏమాత్రం కూడా వాహనాల జోలికి వెళ్ళకూడదన్నారు. మద్యం మానవుల్లోని నరాల్లోకి వెళ్లి నిద్రావస్థకు వెళ్తామని అలాంటప్పుడు నిద్రతో పాటు రాత్రి వాహనాలు వెలుగుల డబుల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డుపక్కన ఉన్న సిగ్నల్స్ ను వాటి విలువను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్స్, సూచిక బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చున న్నారు. మూల మలుపులు వద్ద ఓవర్టేక్ చేయవద్దని, పూర్తిగా ఎడమవైపు వెళ్ళాలని సూచించారు.అదేవిధంగా ఎక్కడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమచికిత్సతో పాటు 108, 101, 104లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారమవుతాయన్నారు.ఎంతో ఖర్చుపెట్టి వ్యయ ప్రయాసాలు ఓర్చి ఇంజనీర్ డాక్టర్ ను తయారుచేస్తే వారు రోడ్డు ప్రమాదాలు వల్ల బలైతే ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా ఆ కుటుంబాలు వీధిన పడతాయని వీటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలలో కాపాడటంతో పాటు ఎదుటి వచ్చే వారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలన్నారు. ఈ మాస ఉత్సవాలు ఇప్పటినుండి ఫిబ్రవరి 14 వరకు నెల రోజులు పాటు స్కూల్స్, కాలేజీలు యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సూచనలపై వాహనదారులు అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో హెూంగార్డు సురేష్, లారీ క్యాబ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు డ్రైవర్లు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి

### కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు



కోదాడ అక్షిత ప్రతినిధి

కాకతీయ సేవా సమితి కోదాడ ఆధ్వర్యంలో నట సార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు పుష్పామాలాంకృతం చేయడం జరిగింది మరియు మాజీ డి.సి.సి.బి. చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతకాలం అన్న నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని తెలియజేశారు. దేశ ప్రధాని పదవికి అవకాశం వచ్చినా కాని రాష్ట్ర ప్రజల కోసం పరిపాలనలో తనదైన శైలిలో బడుగు బలహీన వర్గాల కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, అన్న ఎన్టీఆర్ కృషి చేశాడని కొనియాడారు.కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు , గంటా సత్యనారాయణ , ట్రెజరర్ పోటు రంగారావు ,మార్తి మాధవరావు , కనగాల నాగేశ్వరరావు , డాక్టర్ మల్లెల వెంకట సుబ్బారావు , ముత్తినేని జగన్మోహన్ రావు , మందరపు అనంతరామయ్య , సామినేని రమేష్ , సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావిళ్ళ సీతారామయ్య, బొల్లు రాంబాబు , కనకాల నరసింహారావు , కాకర్ల వెంకటేశ్వరరావు , కొత్త రాంబాబు 17 వ, వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు , మద్దినేని హనుమంతరావు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ,18 వ, వార్డు కౌన్సిలర్ సుబ్బారావు మరియు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనివాళు లర్పించారు తదనంతరం హాజరైన వారందరికీ స్వీట్లు పంపిణీ చేయనైనది.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ఎన్టీఆర్ అభిమానులు

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో స్థానిక నల్లాబావి సెంటర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ 1982 మార్చి 29 వ తేదిన తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలలోకి రాకముందు 30 సంవత్సరాల పాటు తెలుగు సినిమా రంగంలో తిరుగులేని కథానాయకుడుగా వెలుగొందారని ఆయన అన్నారు. రాముడు, క్రిష్ణుడు, వెంకటేశ్వర స్వామిగా ఎన్టీఆర్ పౌరణిక పాత్రలలో జీవించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇండ్ల నిర్మాణం, పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం, రేషన్ కార్డులు, వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆయన అన్నారు. మండలాల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని అన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకులకు పార్టీలో పదవులు ఇచ్చారని, స్థానిక సంస్థలలో బిసి లకు 20% రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. ఎన్టీఆర్ అభిమానులందరూఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్టీఆర్ అభిమానులందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రములో 16 ఎంపి స్థానాలలో విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కౌన్సిలర్ షఫివుల్లా, గోదాల రంగా రెడ్డి, జానకిరాములు, నేరెళ్ళ మధు, గోపగాని గిరి, కొండగడప సూరయ్య, సలిగంటి శ్రీనివాస్, మునిర్ ఖాన్, దాసరి వెంకన్న, గోవిందాచారి, రామాచారి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్‌చే అక్షిత దినపత్రిక క్యాలేండర్ఆవిష్కరణ



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

పత్రికలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలు , ప్రజా ప్రతినిధుల మధ్య వారధిగా పనిచేసి వారి సమస్యలనూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తూ సామాజిక బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నాయి అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ అక్షిత దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో అన్నారు. పత్రికల సేవలను గుర్తించి కొత్తగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం పత్రికా యాజమాన్యం కు, పాత్రికేయులకు అండగా నిలబడి వారి సంక్షేమం కోసం చిత్త శుద్ధి తో పనిచేస్తామని అయన అన్నారు. గురువారం రోజున నల్లగండ్ల లోని ఆయన నివాసంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అక్షిత దిన పత్రిక ఇంచార్జీ బండి రామకృష్ణ గౌడ్ పలువురు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుల తో కలసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కుమార్, బాలూ, నవీన్, పత్తి ప్రవీణ్ కుమార్, చింతల సురేష్, కుడుకుంట్ల రాంబాబు లతో పాటు హైదర్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, మహ్మద్ యూసుఖ్, మహేష్ లు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ చే అక్షిత దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గ వర్గ ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మద్రపు గంగాధర్ రావు లు పార్టీ శ్రేణులతో అక్షిత దినపత్రిక కూకట్ పల్లి ఇంచార్జి రాజు యాదవ్ వారిచేతుల మీదుగా అక్షిత దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పత్రికలు సమాజ హితం కోసం పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాలని అలాగే పాత్రికేయులు నిష్పక్షపాతంగా వార్తలు రాసి నిజ నిజాలు పౌర సమాజానికి మేలు కలిగేలా వ్యవహరించాలి అని ఆయన అన్నారు. అలాగే పాత్రికేయుల కోసం సమగ్ర ప్రణాళిక తో డబుల్ బెడ్ రూం ఇళ్ళు, హెల్త్ కార్డులు, వారి పిల్లల చదువుల కోసం బి ఆర్ ఎస్ పార్టీ గతం లో కృషి చేసింది. ఇప్పుడు కూడా వారి ప్రయోజనాల కోసం కృషి చేస్తాం అని అన్నారు.

## తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన తెలుగు వెలుగు నందమూరి తారక రామరావు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి



గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన కు ఘననివాళి గా బృహత్తర కార్యక్రమం ను ఏర్పాటు చేశారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,సిర్పూర్ కాగజ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ లు టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం సాయి బాబా ఆలయం వద్ద ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు. పేదల సంక్షేమం కోసం పరితపించిన మహా మనిషి ఎన్టీఆర్ అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,నాగేశ్వరరావు, కావూరి ప్రసాద్,మనెపల్లి సాంబశివరావు,ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,బాప్పక యాదగిరి,మయూరి నగర్ అధ్యక్షులు నారాయణ రావు,కావూరి మధు,రాజేంద్ర



ప్రసాద్,కిషోర్, అమర్,స్వరూప్, తిరుపతి,గోపాల్,ప్రభాకర్,వెంకన్న,సాయి యాదవ్,రమేష్,రవి కుమార్ గౌడ్ ,శివాజీ,నరేందర్ ముదిరాజ్,పూర్ణ కలపల, ప్రేమ,పరుచూరి వెంకటేశ్వర రావు,సుబ్రహ్మణ్యేశ్వర్ రావు,రాజేష్ దేవినేని,పాలడుగు ప్రసాద్,రాజేష్,వాసు,శ్రీనివాస్, సత్తి రెడ్డి, హేమాద్రి నాయుడు,శివ,వినోద్, రామచందర్ గౌడ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే విజయ్ ముదిరాజ్, రాంబాబు, సురేష్, పత్తి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# కార్మిక సమ్మెలు - లెనిన్ బోధనలు



"కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు%ౠ%ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి"మార్క్సిజం అనేది ఒకరిద్దరి మేధో సిద్ధాంతం కాదు, అది కార్మికవర్గ విముక్తి మార్గం. శ్రమజీవే సమస్త సంపదకు సృష్టికర్త. కార్మికుల శారీరక, మానసిక శ్రమలే సమాజ పురోగతికి రథచక్రాలు. అంతటి ఉన్నతోన్నతమైన కార్మికులు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం లాంటి సకల అసమాన రుగ్మతల బారినుండి తనను తాను, తన చుట్టూ ఉన్న సకల జనావళిని విముక్తి చేసి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం నేటి చారిత్రక కర్తవ్యం అని మార్క్స్, ఎంగెల్స్ శాస్త్రీయంగా సిద్ధాంతీకరించారు. వారు అందించిన మార్క్సిజం అనే వజ్రాయుధాన్ని చేపట్టి వర్గపోరాటమనే కదనరంగమందు అమానవీయమైన, నీతిబాహ్యమైన, లజ్జాకరమైన పెట్టుబడిదారీ వ్యవస్థను దునుమాడి ప్రపంచంలో మొట్టమొదటిసారి రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని సాధింపచేసిన చిరస్మరణీయుడు లెనిన్. ఆయన అస్తమించి ఈ నెల 21 నాటికి వంద సంవత్సరాలు అవుతుంది. వంద సంవత్సరాల్లో సమాజం ఎంతగానో పురోగమించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో, ఉత్పత్తి విధానంలో అద్భుతమైన ఆవిష్కరణలు జరిగాయి, జరుగుతున్నాయి. దీని ఫలితంగా సంపద పెద్దఎత్తున సృష్టించబడుతుంది. అయితే లెనిన్ జీవించిన నాటి కంటే నేడు అతి కొద్దిమంది దగ్గరే లక్షల కోట్లు పోగుబడుతుంటే, అత్యధిక మంది దారిద్ర్యం, పేదరికం లాంటి సర్వకష్టాలతో కునారిల్లుతున్నారు. ఈ స్థితి నుండి సమాజాన్ని సమూలంగా మార్చకుండా అత్యధికుల వేదనలు, రోదనలు, బాధలు, కన్నీళ్లు నిర్మూలించడం సాధ్యం కాదు. ఇందుకు లెనిన్ బోధనల నుండి ముఖ్యంగా కార్మిక సమ్మెలు, వాటి ప్రాధాన్యతల గురించి ఆయన ఏం చేయాలని చెప్పాడో విస్తృతంగా అధ్యయనం చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న సమ్మెల నేపథ్యంలో ఇది మరింత అవసరం. అందుకు లెనిన్ శత వర్ధంతి సరైన సమయం.సమ్మెలు వాటి ప్రాధాన్యతల గురించి లెనిన్ అనేక సందర్భాల్లో వ్యాసాలు, కరపత్రాలు ప్రచురించారు. అందులో 1899లో 'సమ్మెలపై వైఖరి', 1901లో 'ఏం చేయాలి?', 1912లో 'ఆర్థిక, రాజకీయ సమ్మెల' గురించి రాసిన వ్యాసాలను నేటి నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి అధ్యయనం చేయడం, ఆచరించడం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి.

**సమ్మెలు ఎందుకు జరుగుతాయి ?**

పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం కార్మికవర్గ సమ్మెలు అనివార్యం అని లెనిన్ చెప్పాడు. ఎందుకంటే ఈ వ్యవస్థలో ఆస్తి అని చెప్పబడే భూమి, యంత్రాలు, పెట్టుబడి కొద్దిమంది దగ్గరే ఉంటాయి. "భూ యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను నియమించుకుంటారు. వారు మార్కెట్‌లో అమ్మడానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయిస్తారు. యజమానులు, కార్మికులకు, వారి కుటుంబాలు కనీస జీవనాన్ని గడపడానికి సరిపడ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు. అయితే కార్మికుడు తనకు ఇచ్చిన వేతనానికి మించి ఉత్పత్తి చేసే ప్రతిదీ ఫ్యాక్టరీ యజమానికి లాభంగా మారి అతని జేబులోకి వెళుతుంది. అత్యధికమంది ప్రజలు ఇతరులకు కూలి పని చేస్తారు. వారు తమ కోసం పని చేయరు. వేతనాల కోసం, యజమానుల కోసం పని చేస్తారు. యజమానులు ఎల్లప్పుడూ వేతనాలను తగ్గించాలని లేదా పెంచకుండా ఉండాలని చూస్తారు. కార్మికులకు ఎంత తక్కువ ఇస్తే, వారికి అంత ఎక్కువ లాభం చేకూరుతుంది. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి, బిచ్చగాళ్ళుగా మారకుండా ఉండటానికి సాధ్యమైనంత ఎక్కువ వేతనం పొందడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల, వేతనాలపై యజమానులు, కార్మికుల మధ్య నిరంతర పోరాటం జరుగుతూ వుంటుంది" అన్నాడు. పెరుగుతున్న ధరలు, పేదలకు దూరమవుతున్న ప్రభుత్వ సేవలు ఇప్పుడు పొందుతున్న వేతనాలను కూడా నిజవేతనాలుగా ఉంచవు. వేతనాల పెంపుదల పోరాటం పడిపోతున్న నిజవేతనాలను కాపాడుకోవడానికి, పెరుగుతున్న ధరల భారాలను తట్టుకోవడానికి కార్మికవర్గాన్ని అనివార్యంగా సమ్మెలకు, పోరాటాలకు సిద్ధంచేస్తుంది."1930 నాటి మహా మాంద్యం కారణంగా ఏర్పడిన ఆర్థిక వినాశనాన్ని పరిష్కరించడానికి, పెట్టుబడిదారీ విధానాన్ని రక్షించే ప్రధాన లక్ష్యంతో సంక్షేమ రాజ్యం అనే కీన్స్ సిద్ధాంతం ఉద్భవించింది". సమ్మె పోరాటాలు వర్గ పోరాటాలుగా మారకుండా, తమ ఉనికిని ప్రశ్నార్థకం చేయకుండా ఉండడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు కార్మికులకు సమ్మె హక్కును ఇవ్వాల్సి వచ్చింది. అయితే సరళీకరణ విధానాల నేపథ్యంలో ఈ హక్కును కాలరాయడానికి ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రయత్నిస్తున్నాయి. "అయితే ఒక్క కార్మికుడు ఒంటరిగా పోరాటం చేయడం సాధ్యమేనా? శ్రామిక ప్రజల సంఖ్య పెరుగుతోంది: రైతులు నాశనం చేయబడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణం లేదా ఫ్యాక్టరీల వద్దకు చేరిపోతున్నారు. భూస్వాములు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు కార్మికుల ఉపాధిని దోచుకునే యంత్రాలను ప్రవేశపెడతాయి. నగరాలలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. యజమానికి వ్యతిరేకంగా కార్మికుడు స్వయంగా పోరాడటం అసాధ్యం. కార్మికుడు వేతనాలు పెంచమని కోరితే లేదా వేతన కోతను అంగీకరించకపోతే వీరిని బయటకు పంపి అంతకంటే తక్కువ వేతనాలకు పని చేయడానికి ఆకలితో గేట్ల వద్ద అనేక మంది ఉంటారు" నిరుద్యోగాన్ని సృష్టించిన పాలకులే ఆ నిరుద్యోగ భూతాన్ని చూపి ఉపాధి పొందుతున్న కార్మికుల వేతనాలు పెంచకుండా అడ్డుకుంటారు. 125 ఏళ్ళ క్రితం లెనిన్ చెప్పిన మాటలు ఎంత అక్షర సత్యమో నేడు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె సజీవ సాక్ష్యం. "పెట్టుబడిదారీ విధానంలో కార్మికులు ప్రతిఘటనను ప్రదర్శించలేనప్పుడు లేదా యజమానుల ఏకపక్ష చర్యలను అడ్డుకోలేనప్పుడు శ్రామిక ప్రజలపై భయంకరమైన అణచివేత కొనసాగుతుంది" అని హెచ్చరించాడు.

# అతలాకుతలం

**ఒక్కరోజే సెన్సెక్స్ 1,628 పాయింట్లు డౌన్**

**గడిచిన ఏడాదిన్నరలో ఇదే గరిష్ఠం**

**460 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**

**బ్యాంకింగ్, చమురు సూచీల్లో అమ్మకాల ఒత్తిడి**

**8 శాతానికిపైగా క్షీణించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ విలువ**

**రూ.4.6 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరి**

**పడుతూ.. లేస్తూ సాగుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీ అలజడి. మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణకు పెద్దపీట వేయడంతో సూచీలు ఒక్కసారిగా పడిపోయాయి. సెన్సెక్స్ ఏడాదిన్నర కాలంలో అత్యంత భీకర నష్టాన్ని చవిచూసింది. దీంతో మార్కెట్ సంపద ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో కరిగిపోయింది.**

ముంబై,

దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం పెద్ద కుదుపే చోటుచేసుకున్నది. ఉదయం ఆరంభం నుంచే మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణకు పెద్దపీట వేయడంతో సూచీలు భారీ నష్టాలకు లోనయ్యాయి. సమయం గడుస్తున్నకొద్దీ బ్యాంకింగ్, మెటల్, చమురు రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరిగిపోయింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,628.01 పాయింట్లు లేదా 2.23 శాతం క్షీణించి 71,500.76 వద్ద ముగిసింది. గడిచిన ఏడాదిన్నరకుపైగా కాలంలో ఒక్కరోజే ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. 2022 జూన్ 13న చివరిసారిగా ఈ స్థాయిలో సెన్సెక్స్ నష్టాలను చూసింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే. ఇక ఒకానొక దశలో 1,699.47 పాయింట్లు దిగజారడం గమనార్హం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 460.35 పాయింట్లు లేదా 2.09 శాతం పతనమై 21,571.95 వద్ద నిలిచింది.

**హెచ్‌డీఎఫ్‌సీ దెబ్బ**

దేశీయ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మంగళవారం ప్రకటించిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలే.. ఇంతటి భారీ నష్టాలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫలితాలు మార్కెట్ అంచనాలకు తగ్గట్టుగా లేవని, అందుకే మదుపర్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తోపాటు మొత్తం బ్యాంకింగ్ షేర్ల అమ్మకానికి తెగబడ్డారని వారు చెప్తున్నారు. క్యూ3లో బ్యాంక్ నికర లాభం రూ.17,258 కోట్లుగా ఉన్నది. గతంతో పోల్చితే 2.65 శాతం పెరిగినా.. ఇన్వెస్టర్లను నిరాశపర్చిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ల విలువ ఏకంగా 8 శాతానికిపైగా క్షీణించింది. సెన్సెక్స్‌లో గరిష్ఠంగా 8.46 శాతం దిగజారి రూ.1,536.90 వద్ద స్థిరపడింది. ఇంట్రా-డేలోనైతే 9 శాతం పడిపోయింది. ఇక నిఫ్టీలోనూ 8.15 శాతం నష్టపోయి రూ.1,542.15 వద్ద ముగిసింది. ఈ క్రమంలో ఈ ఒక్కరోజే కంపెనీ మార్కెట్ విలువ లక్ష కోట్ల రూపాయలకుపైగా పడిపోయింది. రంగాలవారీగా చూస్తే.. బ్యాంకింగ్ అత్యధికంగా 4.02 శాతం దిగజారింది. ఆర్థిక సేవలు 3.76 శాతం, మెటల్ 2.86 శాతం, కమాడిటీస్ 2.31 శాతం, టెలీ కమ్యూనికేషన్ 1.94 శాతం, రియల్టీ 1.47 శాతం చొప్పున క్షీణించాయి.

**రూ.6 లక్షల కోట్లు మాయం**

మంగళ, బుధవారాల్లో స్టాక్ మార్కెట్ నష్టాలు.. దాదాపు రూ.6 లక్షల కోట్ల మదుపరుల సంపదను ఆవిరి చేసేశాయి. బుధవారం ఒక్కరోజే రూ.4,59,327.64 కోట్లు హరించుకుపోగా, అంతకుముందు రోజు నష్టంతో చూస్తే ఇది రూ.5,73,576.83 కోట్లకు చేరింది. దీంతో ప్రస్తుతం బీఎస్ఈలో నమోదైన సంస్థల మార్కెట్ విలువ రూ.3,70,35,933.18 కోట్లకు పరిమితమైంది. వడ్డీరేట్ల తగ్గింపుపై అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ చేసిన వ్యాఖ్యలు అటు యూఎస్ పదేండ్ల బాండ్ల ఈల్డ్స్‌ను పెంచగా, ఇటు డాలర్ ఇండెక్స్‌ను ఎగదోసింది. ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తేనే.. దేశంలో ఆర్బీఐ కూడా వడ్డీ కోతల దిశగా కదులుతుంది. అక్కడ ఆలస్యమైతే ఇక్కడా అంతే. దీంతో బ్యాంకింగ్ షేర్లతోపాటు స్టీల్, రియల్టీ ఇతరత్రా ఇంట్రెస్ట్ రేట్ రిలేటెడ్ షేర్లూ కుప్పకూలాయంటున్నారు.

**వడ్డీరేట్ల కోతల ఆశలపై నీళ్లు చల్లిన ఫెడ్ గవర్నర్**

వడ్డీరేట్ల కోతల ఆశలపై ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నీళ్లు చల్లింది. వడ్డీరేట్లు ఇప్పుడప్పుడే తగ్గబోవని ఫెడ్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ అన్నారు. ఓ సదస్సులో మాట్లాడుతూ అమెరికా ఆర్థిక వ్యవస్థ బాగుందని, ద్రవ్యోల్బణం కూడా దిగివస్తున్నదన్న ఆయన.. ఈ నేపథ్యంలో వడ్డీరేట్లను తొందరగా తగ్గించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. దీంతో ఇప్పట్లో వడ్డీరేట్ల కోతలుండవనే సంకేతాలు ఇచ్చినెట్టైంది. నిజానికి ఈ ఏడాది మార్చి నుంచి ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించడం మొదలుపెడుతుందని బలమైన అంచనాలున్నాయి. కానీ వాలర్ వ్యాఖ్యలతో ఈ అంచనాలకు గండి పడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు ఒక్కసారిగా నష్టాలకు లోనయ్యాయి.



# విస్తరణ దిశగా హాస్పిటల్స్



న్యూఢిల్లీ,

దేశంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ భారీగా విస్తరిస్తాయని, ఇందుకు వచ్చే 4-5 ఏండ్లలో రూ.32,500 కోట్లు పెట్టుబడి చేస్తాయని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. ఈ పెట్టుబడితో ప్రస్తుత పడకల సామర్థ్యానికి మరో 30,000 బెడ్స్‌ను జతచేస్తాయన్నది. హెల్త్‌కేర్ సర్వీసులకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రైవేట్ ఆసుపత్రుల అక్యుపెన్సీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 65 శాతం ఉంటుందని, కొవిడ్ పాండమిక్ తర్వాత మెడికల్ టూరిజం పునరుద్ధరణతో వ్యవస్థాగత ప్రైవేటు హాస్పిటల్స్ మార్కెట్ వాటాను పెంచుకుంటున్నాయని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ మైత్రి మాచెర్ల వివరించారు. పడకల విస్తరణలో మెట్రో నగరాలు ముందు ఉంటాయని, వచ్చే కొద్ది సంవత్సరాల్లో ఢిల్లీ, ముంబై, బెంగళూరు తదితర కేంద్రాల్లో గణనీయమైన స్థాయిలో హాస్పిటల్ బెడ్స్ పెరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. ఇన్సూరెన్స్ సదుపాయం వ్యాప్తిచెందడం, జీవనశైలి వ్యాధులు, మెడికల్ టూరిజం వృద్ధి తదితర అంశాలతో సర్జరీలకు డిమాండ్ పెరుగుతున్నదని, దీంతో హాస్పిటల్ పరిశ్రమలోని వ్యవస్థాగత కంపెనీలు ప్రయోజనం పొందుతాయన్నారు.

# లంబోర్గిని సూపర్ సేల్స్ : 2023లో 10,000పైగా కార్ల విక్రయం

లగ్జరీ స్పోర్ట్స్ కార్ తయారీ కంపెనీ లంబోర్గిని చరిత్రలోనే తొలిసారిగా ఒక క్యాలెండర్ సంవత్సరం 2023లో ఏకంగా 10,000కు పైగా యూనిట్లను విక్రయించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. 2023లో లంబోర్గిని పది శాతం వృద్ధితో 10,112 కార్లను విక్రయించింది. ఇటాలియన్ లగ్జరీ కార్ బ్రాండ్ 2023లో 60వ వార్షికోత్సవ వేడుకలను కూడా జరుపుకోవడం విశేషం. రికార్డు స్థాయిలో లంబోర్గిని కార్లు సేల్ అవగా యూరప్ నుంచే అధిక సంఖ్యలో కార్ల విక్రయం నమోదైంది.యూరప్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా (ఈఎంఈఏ) ప్రాంతం నుంచి 3987 యూనిట్లు, అమెరికా నుంచి 3465 యూనిట్లు సేల్ అయ్యాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతం నుంచి 2660 యూనిట్లను విక్రయించారు. ఇక ఈఎంఈఏ ప్రాంతం లంబోర్గిని వాహన విక్రయాల్లో 14 శాతం వృద్ధి సాధించగా, అమెరికాలో 9 శాతం, ఆసియా పసిఫిక్ ప్రాంతం నుంచి 4 శాతం వార్షిక వృద్ధి నమోదైంది.ఇక దేశాల వారీగా చూస్తే 3000 కార్ల విక్రయాలతో అమెరికా టాప్ మార్కెట్‌గా నిలిచింది. జర్మనీలో 961 కార్లు, చైనా నుంచి 845 కార్లు, బ్రిటన్‌లో 801 కార్లు, జపాన్ 660 కార్లు, ఇటలీ 409 కార్లు, కెనడా 357 కార్లు, ఆస్ట్రేలియా 236 కార్లు, ఫ్రాన్స్ 255 కార్లు, స్విట్జర్లాండ్ 211 కార్లు విక్రయించగా తైవాన్‌లో 131 కార్లు, భారత్‌లో 103 లంబోర్గిని కార్ల విక్రయాలు నమోదయ్యాయి.

# సింగిల్ చార్జింగ్‌తో 421 కిలోమీటర్లు




న్యూఢిల్లీ,

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్ సరికొత్త ఈవీని పరిచయం చేసింది. దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని పంచ్ ఈవీ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు రూ.10.99 లక్షల నుంచి రూ.14.49 లక్షల లోపు లభించనున్నది. రెండు బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ పంచ్..25 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 315 కిలోమీటర్లు, 35 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 421 కిలోమీటర్ల దూరం ప్రయాణించనున్నది. స్మార్ట్ డిజిటల్, ఫోన్ చార్జింగ్, 366 లీటర్ల బూట్‌స్పేస్, వాయిస్ అసిస్టెంట్స్ రూఫ్‌టాప్ వంటి ఫీచర్స్‌తో రూపొందించింది. కేవలం 9.5 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు నాలుగు రంగుల్లో లభించనున్నది.

# ఎస్బీఐని మించిన ఎల్ఐసీ

**అత్యంత విలువైన పీఎస్‌యూగా బీమా దిగ్గజం**

న్యూఢిల్లీ,

బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) మార్కెట్ విలువ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) విలువను తాజాగా అధిగమించింది. దీంతో అత్యంత విలువైన ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసీ తన స్థానాన్ని తిరిగి చేజిక్కించుకుంది. బుధవారం మార్కెట్ ట్రేడింగ్ తొలిదశలో ఎల్ఐసీ షేరు రూ. 900 స్థాయిని మించడంతో మార్కెట్ విలువ రూ.5.64 లక్షల కోట్లకు చేరగా, అదే సమయంలో రూ.635 ధరతో షేరు ట్రేడయినపుడు ఎస్బీఐ విలువ రూ.5.63 లక్షల కోట్లుగా ఉన్నది. తదుపరి మార్కెట్ ముగింపులో ఈ రెండు షేర్లూ క్షీణించి రూ.887, రూ. 526 స్థాయిల వద్ద నిలిచాయి. ముగింపు సమయానికి ఎల్ఐసీ విలువ రూ.5.60 లక్షల కోట్లుకాగా, ఎస్బీఐ విలువ రూ. 5.58 లక్షల కోట్లు.

**ఐపీవో ధరకు చేరడం ఇదే తొలిసారి**

ఎల్ఐసీ అత్యంత విలువైన పీఎస్‌యూ అయినప్పటికీ, ఐపీవోలో మదుపుచేసిన ఇన్వెస్టర్లకు ఇప్పటివరకూ ఏమాత్రం రాబడిని ఇవ్వలేకపోయింది. పబ్లిక్ ఆఫర్‌లో కేంద్ర ప్రభుత్వం షేర్లను విక్రయించిన కొద్ది నెలలకే ఇది రూ.530 స్థాయికి పతనమై ఇన్వెస్టర్ల సంపదను కరిగించివేసింది. అయితే ఒకటిన్నర సంవత్సరానికి ఎట్టకేలకు దాదాపు ఐపీవో ధరకు ఎల్ఐసీ షేరు చేరగలిగింది. బుధవారం ఎల్ఐసీ షేరు ఇంట్రాడేలో రూ. 917 స్థాయికి పెరిగిన అనంతరం రూ. 887 వద్ద ముగిసింది. ఎల్ఐసీలో ప్రస్తుతం ప్రభుత్వానికి 96.5 శాతం వాటా ఉన్నది. 2022 మే నెలలో షేరుకు రూ. 949 ధరతో ఆఫర్ జారీచేయగా, చిన్న ఇన్వెస్టర్లకు రూ.45 డిస్కౌంట్‌తో షేర్లను కేటాయించారు. రూ.875 ధరతో ఇది లిస్టయ్యింది.



# ఆర్ వి ఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో పోచన్నపేట గ్రామంలో ఆర్.వి.ఎం హాస్పిటల్ వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆరోగ్య సమస్యలను నివృత్తి చేస్తూ డాక్టర్లు సంయుక్త,మధురిమ, అద్విత,ప్రభాస్, ప్రణీత్, ప్రీతమ్,లు 300 మందికి పైగా ప్రజలకి చెకప్ చేసి అనంతరం తదుపరి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఆపరేషన్లు అవసరం అయిన వారిని బస్ ద్వారా శుక్ర వారం తిసుకెళ్ళనున్నరు. ఈ కార్యక్రమంలో మేనేజర్స్ మంచినీళ్ళ లక్ష్మణ్ మార్కెటింగ్ సిబ్బంది,గణేష్ రెడ్డి, సర్పంచ్ గట్టు మంజుల , ఎంపిటిసి అరుణ ఐలయ్య, ఉపసర్పంచ్ జూల క్రిష్టయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, మహేందర్ రెడ్డి, శిద్దారెడ్డి, మల్లేష్, గుర్రాల రవీందర్ రెడ్డి, జూకంటి గణేష్, రవీంద్ర చారి, నరసింహులు, గద్దరాజు, సాంబయ్య , చారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ అయిన మహిళను పరామర్శించిన బచ్చన్నపేట ఎంపీపీ: బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన గుంటుపల్లి మహేశ్వరికి జనగామ జిల్లా పెంబర్తి వద్ద యాక్సిడెంట్ జరిగింది.ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నీలిమ హాస్పిటల్ లో చేర్చారు. ఈ విషయం తెలుసుకున్న బచ్చన్నపేట ఎంపీపీ నీలిమ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు పేదల పెన్నిధి, ఆపద్బాంధవుడు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ బ్రహ్మం, తాళ్ల పెల్లి పెంటయ్య, ఎండి అజీముద్దీన్, పాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో కేంద్ర మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే పర్యటన

## పులిచర్లలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహెంద్రనాథ్ పాండే నల్గొండ జిల్లాలో ఒక్కరోజు పర్యటన కోసం వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రచారం కోసం నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం ఇక్కడకు రానున్నారు. పెద్దవూర మండలం పులిచర్ల లో సాయంత్రం 3 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో ఆయన పాల్గొంటారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడతారు. కేంద్ర పథకాలపై ముద్రించిన కరపత్రాలు, పుస్తకాలు విడుదల చేస్తారు. దేశ వ్యాపితంగా కొనసాగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతి గ్రామానికి వెళ్తోంది. వీడియో వాహనాల ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశం వినిపించడంతో పాటు ఆయా ప్రభుత్వ శాఖలు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి మంజూరు చేస్తారు. 2047 నాటికి పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దుటం ఈ కార్యక్రమం ఉద్దేశం అని ప్రధాని మోడీ ప్రకటించారు.

# ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ పూర్తి..ఆర్డీఓ చెన్నయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ పూర్తి చేసినట్లు ఆర్డిఓ బి.చెన్నయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గంలో 93,740 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.. మిర్యాలగూడ పట్టణంలో 30,885, మిర్యాలగూడ రూరల్ లో 23,378, వేములపల్లిలో 9455 మాడుగుల పల్లిలో 6,915, దామరచర్లలో 16,822, అడవిదేవులపల్లిలో 6,285 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మొత్తం దరఖాస్తులను ఆన్లైన్ పూర్తి చేసినట్టు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా సవరణ చేపట్టినట్లు ఈనెల 20, 21 తేదీలలో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు తమ ఓటును సరిచూసుకోవాలని చేర్పులు మార్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్లు బాధ్యతగా తమ ఓటును సరి చూసుకోవాలన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు కోసం ఇప్పటివరకు మిర్యాలగూడ డివిజన్లో 10 మండలాల్లో 2,517 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఇందులో అడవిదేవులపల్లిలో 76, మాడుగుల పల్లి లో 134, వేములపల్లిలో 139, త్రిపురారంలో 191, తిరుమలగిరి సాగర్లో 198, దామరచర్లలో 213, నిడమనూరు లో 213, పెద్దాపురంలో 255, అనుములలో 273, మిర్యాలగూడలో 845 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు హక్కు కలిగిన వారు కూడా తిరిగి నమోదు చేసుకోవాలన్నారు.



# రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు

## ఇదే తన స్వప్నమన్న సిఎం రేవంత్

## దావోస్ సదస్సులో మాట్లాడిని సిఎం

## టాటా గ్రూపుతో స్కిల్ సెంటర్లపై ఒప్పందం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండదవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాల్లోవిస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార





ప్రణాళికలపై చర్చించారు.టీ రంగంలో టాటా కన్‌స్టలెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి.ఇందులో 80 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. రాబోయే కొన్నేళ్లలో టీసీఎస్ మరింత వృద్ధి చెందనుంది. టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్, సికోర్స్ కీ, జిఇ, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి పెట్టుబడులు పెట్టింది. ిూష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టు చేపడుతోంది. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్నితగ్గించే బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తుంది. కొత్త కోర్సులకు పెట్టుబడులు పెడుతుంది. టాటా గ్రూప్ కు చెందిన ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్ ను ట్రాన్సిట్ హబ్ గా ఎంచుకోనుంది. హైదరాబాద్ నుంచి డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచనుంది. తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో పెట్టబడులు పెడుతున్న టాటా గ్రూప్ నకు తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు టీటీఎల్ బాగస్వామ్యం పంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని సీఎం టాటా గ్రూప్ ను స్వాగతించారు.మ గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహాత్మకమైన కేంద్రంగా ఉందని, వీలైనంత మేరకు రాష్ట్రంలోతమ గ్రూప్ వ్యాపారాలను రాష్ట్రంలో విస్తరిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. కొత్త ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం. ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విమానయాన రంగంలో ఎన్నో అవకాశాలు

## 30కోట్ల మందిని విమానయనాన్నికి చేరువ చేసే లక్ష్యం

## వింగ్స్ ఇండియాతో దేశ పౌరవిమానయాన ఘనత

## కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలో దేశం ముందుకు దూసుకుని పోతున్నదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. వింగ్స్ ఇండియా 2024 కార్యక్రమంతో ప్రపంచస్థాయిలో దేశ పౌరవిమానయాన ఘనత చాటి చెప్పొచ్చని ఆయన అన్నారు.గురువారం బేగంపేట్ ఏయిర్ పోర్ట్ లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించే... వింగ్స్ ఇండియా 2024, గ్లోబల్ ఏవియేషన్ సమ్మిట్ ను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..విమానయాన రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని... అత్మనిర్భర్ భారత్ కార్యక్రమం పౌర విమానయాన రంగానికి ఎంతో తోడ్పాటునందిస్తోందన్నారు. గత ఏడాది 15.2కోట్ల మంది ప్రయాణికులు విమానాల్లో ప్రయాణించారని తెలిపారు. 2030 కల్లా 30కోట్ల మందిని విమానయనాన్నికి దగ్గర చెయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలో అత్యధిక ఎయిర్ క్రాఫ్ట్ లను భారత్ కొనుగోలు చేస్తోందని.. మన దగ్గర 57 ఫ్లయింగ్ ట్రైడ్ ఆర్గనైజేషన్ లు ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 10వేల మంది మహిళలకు డ్రోన్లపై శిక్షణ ఇస్తామని సింధియా చెప్పారు. డ్రోన్లకు 80శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. బోయింగ్, ఎయిర్ బస్ నుంచి ప్రపంచస్థాయి విమానాలను పలు సంస్థలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. అంతర్జాతీయ విమానాల ప్రదర్శనకు హైదరాబాద్ మరోసారి వేదికైంది. ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన ప్రదర్శనా కార్యక్రమం వింగ్స్ ఇండియా 2024 బేగంపేట విమానాశ్రయంలో గురువారం ప్రారంభమైంది. మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ , ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో వింగ్స్ ఇండియా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఏవియేషన్ పరిశ్రమలో అత్యుత్తమమైనవి తమ వినూత్న విమానయాన సాంకేతికత, విమాన యంత్రాలను ప్రదర్శిస్తాయి. దీని థీమ్ 'అమృత్ కాల్‌లో భారతదేశాన్ని ప్రపంచానికి అనుసంధానించడమని.. ఇది భారత పౌర విమానయానానికి వేదిక అంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గత రెండేళ్లలో ప్రయాణికుల సంఖ్య 260 మిలియన్‌లు పెరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వింగ్స్ ఇండియా కార్యక్రమానికి ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందంటూ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హైదరాబాద్ నుంచి అమెరికాకు నేరుగా వారంలో మూడు సార్లు విమాన సౌకర్యం కల్పించాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామని తెలిపారు. ిూష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వింగ్స్ ఇండియా కార్యక్రమానికి ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందంటూ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హైదరాబాద్ నుంచి అమెరికాకు నేరుగా వారంలో మూడు సార్లు విమాన సౌకర్యం కల్పించాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామని తెలిపారు.హైద్రాబాద్ మహానగరంలో నాలుగురోజుల పాటు ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో జరగనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 విమానంతో పాటు అనేక విమానాల ప్రదర్శన జరగనుంది. ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరుకానుండగా.. దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అన్ని రకాల విమానాలు వింగ్స్ ఇండియా ప్రదర్శనలో పాల్గొననున్నాయి. భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం ఈనెల 18 నుంచి 21 వరకు విన్యాసాలు నిర్వహిస్తుంది. 18న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15 నుంచి 5, 19న ఉదయం 11 నుంచి 12 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15-5 వరకు విన్యాసాలు ఉంటాయి. 20, 21వ తేదీల్లో సందర్శకులను అనుమతిస్తారు. దీని టికెట్ రూ.750గా నిర్ణయించారు. 'బుక్‌మైషో' యాప్ ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. మూడేళ్లలోపు పిల్లలకు ఉచితం.

# నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి

**కోదాడ అక్షిత ప్రతినిది**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కోదాడ మాజీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు.ఆద్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహనీయుడని అలాంటి మహనీయుడు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో రాజకీయాలను సహించారని అలాంటి గొప్ప వ్యక్తి తెలుగుదేశం పార్టీ స్థాపించటం ఒక గొప్పతనమని అలాంటి పార్టీలో మేము పనిచేయడం ఎంతో సంతోషకరంగా ఉందని రానున్న రోజుల్లో తెలుగుదేశం మళ్లీ పూర్వవైభవం రావడం ఖాయమని సైదేశ్వర రావు అన్నారు ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రేటరీ నంబూరు సూర్యం .రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులుకోదాటిగురవయ్య. ఉన్నం హనుమంతరావు .వెంకట నరసయ్య .కొండ సోమయ్య .కొల్లు సత్యనారాయణ .షేక్ హబీబ్ .కొత్త రాంబాబు. గుళ్లపల్లి రమేష్. ముంద్రా రామారావు. షేక్ బాబాషర్ఫుద్దీన్. ముత్తవరపు కోటేశ్వరరావు .నర్రా రమేష్ .రామినేని నరసింహారావు. మల్లెల నాగేశ్వరరావు .మాదాల రాంబాబు .నువ్వుల సుబ్బారావు. బొర్ర హనుమంతరావు .ముంద్రా సత్యనారాయణ .చల్లా బాబు. శివలింగయ్య .బండారుపల్లి వెంకటేశ్వర్లు .నెల్లూరు వెంకటేశ్వర్లు. రోశయ్య. చెరుకూరు వెంకటేశ్వరరావు .కోటి వీరయ్య రామునాయక్ .రవి.ప్రసాద్ .విజయారావు. శంకర్. నర్సింహరావు. సూరిబాబు. తదితరులుపాల్గొన్నారు.





# 22న ముఖ్యులు హాజరు కావాలి...నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 22న హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగే నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కోరారు. గురువారం మిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయా మండలాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో రాష్ట్ర ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్గొండ డీసీఎంఎస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్గొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్ని మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపీపీలు, ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, జెడ్పీటీసీ లు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లు మాట్లాడారు.

# టీ యు ఎఫ్ ఐ డీ సి క్రింద అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి : బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

టీ యు ఎఫ్ ఐ డీ సి పథకం క్రింద అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలని జిడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన సమీక్ష సమావేశం టీ యు ఎఫ్ ఐ డీ సి పథకం క్రింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించి సమర్థంగా ప్రణాళికలు రూపొందించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లో ముంపు నివారణ చర్యల్లో భాగంగా గతం లో సూచించిన అభివృద్ధి పనులే కాకుండా ఇందులో చేర్చాల్సిన పనులైన ఫ్లడ్ మేనేజ్మెంట్ (వరదల నివారణ) పైన కమీషనర్ తగు సూచనలు చేస్తూ భద్రకాళి నాలా, బండ్ నుండి వెళ్ళే నాలా, చిన్న వడ్డేపల్లి చెరువు నుండి,పెద్ద వడ్డేపల్లి నుండి వెళ్ళే నాలా లతో పాటు రిటైనింగ్ వాల్స్, బల్దియా పరిధి లోని 66 డివిజన్ లలో అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టు లు, అంతర్గత రహదారులు, స్ట్రాం వాటర్ డ్రైన్ ల నిర్మాణాల గురించి ఇంజనీరింగ్ అధికారులతో విపులం గా చర్చించారు. ఈ సమావేశం లో ఎస్ ఈ లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న,డి సి పి ప్రకాష్ రెడ్డి ఈ ఈ శ్రీనివాస్, ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా కన్నెగంటి వెంకటాచారి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా అధ్యక్షుడు పివీ శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం రామన్న పేట రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట ప్రాంతానికి చెందిన కన్నెగంటి వెంకటాచారి కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నర్సింహా, కో కన్వీనర్ మడ్డూరి ప్రభాకర్ రావు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము యాదయ్య, సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, సిందం లింగయ్య, కూనూరి సుధాకర్, కడగంచి జంగయ్య, గొరిగే బీరప్ప, కానుగంటి అంజయ్య, ఏలూరి రవి యాదవ్, లక్ష్మణ్, చిన్నపాక స్వామి, అంజయ్య, శుభకోటి శశి కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులు

- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి
- చేసిన టీడీపీ నాయకులు







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నివాళులు అర్పించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఒక యుగపురుషులు అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహానుభావుడు అని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని, తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాజకీయాల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టి.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, బిసి సెల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పున్న వెంకటేశం, రైతు నాయకులు మామిడి పద్మా రెడ్డి, నాయకులు పోచబోయిన నరసింహా, బత్తుల సత్యం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, దిండిగాళ్ల రాములు, గోసిక చక్రపాణి, గాదె జానీ, సాయని శేఖర్, గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, రాపోలు బలరాములు, నీల నరేష్, నీల హరిబాబు, అయిలయ్య, వడ్లకొండ సత్తయ్య, మాంద్ర మల్లేశం, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# భూకంపాలను తట్టుకునేలా అయోధ్య

## ఆలయ నిర్మాణంలో ఆధునిక సాంకేతికత

## వెయ్యేళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేల నిర్మాణం

**అయోధ్య, అక్షిత ప్రతినిధి**

అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమ తేది సమీపిస్తున్న కొద్దీ.. ఆలయ నిర్మాణ విశేషాల కోసం చాలా మంది వెతుకుతున్నారు. ఎలాంటి భూకంపం, వరదలు వచ్చినా వెయ్యేళ్లపాటు తట్టుకునేలా ఆలయ డిజైన్ జరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. వారు అయోధ్యను ఒక ఇంజినీరింగ్ అద్భుతమని అభివర్ణిస్తున్నారు. కేవలం ఆధ్యాత్మిక స్థలంగానే కాకుండా గుడి నిర్మాణంలో ఎంతో సైన్స్ దాగి ఉందని అంటున్నారు. రామమందిరాన్ని టాటా, ఎల్ అండ్ టీ కంపెనీలు నిర్మించాయి. గుడి నిర్మాణ పక్రియలో అధునాతన టెక్నాలజీని వినియోగించాయి. సంప్రదాయ నాగర శైలి వాస్తు శిల్పం నుంచి ప్రేరణ పొంది రూపొందించిన 360 స్తంభాలు ఆలయంలో ఉన్నాయి. వాటిని పూర్తిగా రాయితో మలిచారు. ఎక్కడా ఇనుము, ఉక్కు, సిమెంట్ మిశ్రమాలను వాడలేదు. వీటితోపోల్చితే రాయికి జీవితకాలం ఎక్కువ, భూకంపాలు వచ్చిన తట్టుకోగలిగే సామర్థ్యం రాయికి ఉంటుందని అధికారులు తెలిపారు. తొలుత భారీ గొయ్యి తీసి.. దాన్ని 56 పొరల కాంపాక్ట్ కాంక్రీట్‌తో గట్టిపరిచారు. దీంతో పునాది మరింత పటిష్టంగా మారింది. పునాదులు వేసే దగ్గరి నుంచి పిల్లర్లు నిలబెట్టే వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. బయటి ఉష్ణోగ్రతల ప్రభావం పునాదుల్లో ఫిల్ చేసే కాంక్రీట్ మిశ్రమంపై పడకుండా రాత్రిపూట మాత్రమే పనులు చేసేవారు. ఆలయ నిర్మాణానికి 150 మంది ఇంజినీర్లు, వేల సంఖ్యలో కార్మికులు రేయింబవళ్లు కష్టపడ్డారు. 6.5 తీవ్రతతో భూకంపాలు వచ్చినా తట్టుకునే సామర్థ్యం ఆలయానికి ఉంది. నేపాల్ నుంచి అయోధ్య వరకు భూకంప తీవ్రతను కొలిచే నిపుణుల బృందం రిపోర్టునిచ్చింది. ఇంజినీర్లు కొన్ని దశాబ్దాలుగా ఆలయ పరిసరాల్లో నమోదవుతున్న వర్షపాతం రికార్డులను పరిశీలించి భవిష్యత్తులో వరదలు వచ్చినా రామమందిరంపై ప్రభావం పడకుండా డిజైన్ చేశారు.

# రైతులకు ఎరువులు సిద్ధం చేయండి

- పంటలకు అనుగుణంగా స్టాక్ చేర్చాలి
- గ్రామస్థాయి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,**

రైతులకు కావలసినటువంటి అన్ని రకాల ఎరువులను సిద్ధంగా పెట్టడమే కాకుండా, గ్రామస్థాయి వరకు చేర్చే ప్రణాళికతో సంసిద్ధంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో, అగ్రికల్చర్ సంచాలకులు బి. గోపి, ఏం.డి మార్క్‌ఫెడ్ సి.హెచ్. సత్యనారాయణ, ఏం.డి ఆగ్రోస్ కె .రాములు , ఏం.డి టెస్ కాబ్ ఎన్. మురిలిధర్ , ఇతర డిపార్టుమెంట్ అధికారులు ఎరువుల కంపెనీలతో యాసంగి ఎరువుల లభ్యత మరియు సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నోడల్ ఏజెన్సీ, ఎరువుల కంపెనీల తో చర్చించి సిద్ధం చేయమని ఆదేశించారు. అంచనా ప్రకారం రైతుల అవసరాల మేరకు, ఎరువులను ముందస్తుగానే గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ నుండి లారీ డ్రైవర్ల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాలోని రెండు ప్రాంతాలలో ఎరువుల సరఫరాలో జాప్యం పై స్పందిస్తూ జిల్లా అధికారులను సకాలంలో కావలిసిన ఎరువులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రాంతాల వారీగా, పంటల వారీగా, పంట దశల వారీగా ఎరువుల అవసరాలను ముందస్తుగానే గుర్తించి, అవసరం మేరకు ఎరువులను అంచనా వేసుకుని గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో వుంచవలసిందిగా అధికారులను నిర్దేశించారు. దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన గురి కావాల్సిన అవసరం లేదని కావాల్సిన ఎరువుల నిల్వలు ఉన్నయని తెలిపినారు. పాత రుణాల బకాయిల గురించి సమీక్షించారు, ఈ సమీక్షలో మొండి బకాయిలు మరియు నాన్ అగ్రికల్చర్ రుణాలను తీర్చని వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలను నియమాల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. నిజామాబాద్ పర్యటనలో రైతులు ఇచ్చిన వినతి పత్రాలు పై సానుకులముగా స్పందించి ఫాక్స్ లో నిభందనలకు విరుధముగా తీసుకున్న రుణాల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏం.డి టెస్ కాబ్ ని ఆదేశించారు. అలాగే ఫాక్స్ సంఘాలని బలోపేతం చేయాలని సూచించారు. వారం రోజులలో రుణాలను తీర్చనీ వారి పై, రుణాల రికవరీ చేయని అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు.

# నేడు విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## జగన్ చేతులమీదుగా ఆవిష్రణ కార్యక్రమం

## అందరూ హాజరు కావాలని మంత్రి నాగార్జున పిలుపు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి**

విజయవాడలో శుక్రవారం జరిగే అంబేద్కర్ విగ్రహా విష్కరణకు రంగం సిద్దమయ్యింది. సిఎం జగన్ చేతుల మీదుగా భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని మంత్రి మేరుగు నాగార్జున పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరణ చేస్తారు అని చెప్పారు.జాతి యావత్తూ గర్వించే ఏరియాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అంబేద్కర్ కోరుకున్న ఆశయాలను సీఎం జగన్ నెరవేర్చు తున్నారని అన్నారు. అంబేద్కర్ భావజాలం ఈ సమాజానికి ఉపయోగపడేలా చేయాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతానని చెప్పి చంద్రబాబు మోసం చేశారనే విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఎక్కడో ముళ్ల పొదల్లో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నం చేశారు అని మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.400 కోట్లతో అంబేద్కర్ విగ్రహం అవసరమా? అని చంద్రబాబు అడగటం సిగ్గుచేటని, ఐదేళ్లు అధికారం ఉన్నా చంద్రబాబు కావాలనే అంబేద్కర్ విగ్రహం పెట్టలేదని దుయ్యబట్టారు. నేషనల్ క్రైం రిపోర్టు చూస్తే చంద్రబాబు హయాంలో దళితులపై ఎన్ని దాడులు జరిగాయో తెలుస్తుందని అన్నారు . కానీ సీఎం జగన్ పేద ప్రజలకు పునరంకితమై పని చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ చేపట్టిన సంస్కరణలకు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ విగ్రహమని సంతనూతల ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. దళితుల ఆత్మగౌరవం అంబేద్కర్ అని ఉద్ఘాటించారు.

# ఎన్టీఆర్ కుటుంబంలో విభేదాలు

## జూనియర్ ఫ్లెక్సీల తొలగింపుతో దుమారం

హైదరాబాద్, నందమూరి కుటుంబంలో మరోసారి విభేదాలు బయటపడ్డాయి. గురువారం నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ల మధ్య ఫ్లెక్సీల వార్ చోటుచేసుకుంది. రామారావు వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఈరోజు ఉదయం బాలకృష్ణ నివాళులర్పించారు. ఆయనతో పాటు పలువురు కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పించారు. తర్వాత అక్కడి నుంచి బాలకృష్ణ వెళ్లగానే ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలను తొలగించారు. బాలయ్య ఆదేశాలతోనే ఆ ఫ్లెక్సీలు తొలగించినట్లు తెలుస్తోంది. దీంతో బాలకృష్ణ, తారక్ ను దూరం పెడుతున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.కాగా, బాలకృష్ణ కంటే ముందే తెల్లవారుజామున తారక్, కళ్యాణ్ రామ్‌లు కలిసి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. గత కొన్ని రోజులుగా జూనియర్ ఎన్టీఆర్ ఆయన బాబాయ్ నందమూరి బాలకృష్ణ మధ్య గ్యాప్ ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ప్రచారానికి బలం చేకూర్చే ఘటన చోటు చేసుకుంది. మరోవైపు అక్కడికి తారక్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జూనియర్ ఎన్టీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. ఆ తర్వాత కొద్దిసేపటికి బాలకృష్ణ అతడి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి చేరుకున్నారు. ఆయన తన తండ్రికి అంజలి ఘటించారు. ఇంతవరకూ బాగానే ఉన్నా.. బాలకృష్ణ వెళ్లిపోయిన తర్వాత ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన తారక్ ఫ్లెక్సీలను బాలయ్య అభిమానులు తొలగించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. బాలకృష్ణ సూచనల మేరకే వీటిని తొలిగించారనే ప్రచారం జరుగుతోంది. వాటిని వెంటనే తొలగించాలంటూ బాలకృష్ణ ఆదేశిస్తున్న వీడియోలు కూడా బయటకు వచ్చాయి. దీనిపై తారక్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






# అవి ఆయుర్వేదిక్ బీడీలు

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గుంటూరు కారం'. సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ చిత్రంలో ఎక్కువగా బీడీలు కాలుస్తూ కనిపించారు మహేష్‌బాబు. స్వతహాగా ఆయన ధూమపానాన్ని ప్రోత్సహించరు. అయితే 'ఒక్కడు', 'పోకిరి'లాంటి చిత్రాల్లో మాత్రం క్యారెక్టర్ డిమాండ్ మేరకు సిగరెట్లు ఊదారు. 'గుంటూరు కారం' సినిమా ఆసాంతం బీడీలు తాగుతూ కనిపించారు. ఈ సినిమా ఊర మాస్ ఎంటర్‌టైనర్. గుంటూరు రమణగా మాస్ పాత్రలో కనిపించారు మహేష్‌బాబు. మాస్ ఇంపాక్ట్ కోసం ఆయన బీడీలు కాల్చక తప్పలేదు. తాజాగా సినిమాకు సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాలను మహేష్‌బాబు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వివరించారు. "నా గత చిత్రాలకు భిన్నంగా ఇందులో డ్యాన్స్ మూమెంట్స్ ఉండాలని ముందునుంచే నేను, డైరెక్టర్ అనుకొని రమణ పాత్రకు అనుగుణంగా పాటలను డిజైన్ చేసుకున్నాం. నేను స్మోకింగ్‌ను అస్సలు ప్రోత్సహించను. అయితే సినిమాలో నేను బీడీ కాల్చడం వెనుక ఉన్న అసలు కథ ఇప్పుడు చెబుతా. అవి ఆయుర్వేదిక్ బీడీలు. లవంగం ఆకులతో తయారుచేశారు.



# 'ఓజీ'లో పవన్ పాట

అగ్ర హీరో పవన్‌కల్యాణ్ పాటలు పాడటం కొత్తేమీ కాదు. తమ్ముడు, ఖుషి, జాని, గుడుంబా శంకర్, అత్తారింటికి దారేది వంటి చిత్రాల్లో ఆయన తన గాన కౌశలంతో అభిమానుల్లో జోష్‌ను నింపారు. తాజా చిత్రం 'ఓజీ' కోసం పవన్‌కల్యాణ్ మరోమారు గొంతు సవరించుకోవడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో కథానుగుణంగా పవన్‌కల్యాణ్‌తో ఓ పాట పాడించే అవకాశం ఉందని సంగీత దర్శకుడు తమన్ వెల్లడించారు. దీంతో మరోమారు పవన్‌కల్యాణ్ గళం నుంచి మాంచి హుషారైన పాట వినొచ్చని అభిమానులు సంబరపడిపోతున్నారు. 'ఓజీ' చిత్రాన్ని జపాన్-ముంబయి నేపథ్య కథాంశంతో తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. కొద్ది మాసాల క్రితం విడుదల చేసిన ఈ సినిమా గ్లింప్స్ అంచనాలను పెంచింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు.



# ఆ వార్తల్ని నమ్మొద్దు!

విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఓ సినిమా రూపొందిస్తున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రమిది. అధిక బడ్జెట్ కారణంగా ఈ సినిమా హఠాత్తుగా ఆగిపోయిందన్న ప్రచారాన్ని చిత్ర యూనిట్ ఖండించింది. 8 నెలల క్రితం 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్టుకు పూజా కార్యక్రమాలు చేశారు. ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమా ఆగిపోయిందన్న వదంతులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ చిత్ర బృందం క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తలు నమ్మొద్దని పేర్కొంది. విజయ్ ప్రస్తుతం 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో బిజీగా ఉన్నారు. అది పూర్తయ్యాక 'వీడీ12' షూటింగ్‌ను మార్చి మొదటి వారంలో ప్రారంభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తెరకెక్కిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో విజయ్ గూఢచారి పాత్రలో కనిపించనున్నారు. శ్రీలీల విజయ్‌తో జత కడుతున్నది. ప్రస్తుతం విజయ్ హీరోగా నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' చిత్రీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఒక భారీ షెడ్యూల్‌ను ఇటీవలే న్యూయార్క్‌లో పూర్తి చేశారు మేకర్స్. పరశురాం దర్శకత్వంలో రానున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయిక.



# ఆ సన్నివేశాలు ఇబ్బందిగా అనిపిస్తాయి!

అచ్చ తెలుగు అందం అంజలి తెలుగుతో పాటు దక్షిణాది భాషల్లో దూసుకుపోతున్నది. కథాబలమున్న చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలను ఎంపిక చేసుకుంటూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నది. 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రంతో ఈ భామ త్వరలో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నది. ఇదిలావుండగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమాల్లో ముద్దు సన్నివేశాల్లో నటించడంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది అంజలి. ఇంటిమేట్ సీన్స్ తనకు అసౌకర్యంగా అనిపిస్తాయని, అయితే కథానుగుణంగా కొన్నిసార్లు అంగీకరించాల్సి వస్తుందని చెప్పింది. 'నిజజీవితంలో ప్రేమికుల మధ్య ఉండే కెమిస్ట్రీకి, ఆన్‌స్క్రీన్‌లో ప్రేమికుల మధ్య ఉండే కెమిస్ట్రీకి చాలా తేడా ఉంటుంది. అలాంటి సీన్స్ చేసేటప్పుడు నా కోస్టార్ ఏమనుకుంటాడో, ఎలా స్వీకరిస్తాడోననే టెన్షన్ ఉంటుంది. ఒక్కోసారి కథలో భాగంగా రొమాన్స్ పండించడానికి అలాంటి సీన్స్‌లో నటించడం తప్పనిసరి అవుతుంది. అప్పుడు ఇష్టం లేకున్నా చేయాల్సిందే. ఏదిఏమైనా ముద్దు సీన్స్‌లో నటించడం చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది' అని అంజలి చెప్పుకొచ్చింది.



బ్లాకలర్ డ్రెస్‌లో వయ్యారాలు ఒలకబోస్తున్న భూమి పెడ్నేకర్..

# ఎంపిఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకుంటాం :పురం సంతోష్ కుమార్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



చిట్యాల మండలం కేంద్రంలోని వెలిమినేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపిఎల్ పరిశ్రమ ను విస్తరించవద్దని రేపు పరిశ్రమ వద్దా చేపట్టే ప్రజాభిప్రాయా సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పురం సంతోష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో ఈ పరిశ్రమను ఆశీర్వాద్ అనే పేరుతో నడిపేవారని,ఇక్కడి ప్రజలు పరిశ్రమ నుండి వెదజల్లే కాలుష్యం వల్ల అనేక ఇబ్బందులు గురయ్యారని,వ్యవసాయానికి సాగు చేయడానికి వీలు లేకుండా భూమి నల్లగా మారేదని ,పశు వులు,మూగజీవాలు చనిపోయాని అన్నారు. పరిశ్రమ వెదజల్లే కాలుష్యం తో భూగర్భ జలాలు కూడ పనికి రాకుండా అయ్యేవని సాగు, త్రాగు నీరు పూర్తిగా కలుషితం కావడం తో ప్రజలు అనారోగ్యానికి గురయ్యేవారు. ఇక్కడి ప్రజలు కోర్టుకు వెళ్లి పరిశ్రమ ను మూసి వేయించారాని, మళ్ళి అదే పరిశ్రమ ను పేరు మార్చి మళ్ళి పెట్టాలని చూస్తున్నారని అన్నారు. రైతులకు,ప్రజలకు హాని తలపెట్టే ఏ పరిశ్రమ అయిన మేము అడ్డుకుంటామని అన్నారు. పరిశ్రమ విస్తరణ కు రేపు చేపట్టే ప్రజాభిప్రయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పురం సంతోష్ కుమార్ అన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్యాక్టరిని వెంటనే మూసివేయాలి.

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

ఎవరు అధికారంలో ఉంటే ఆ ప్రజా ప్రతినిధులను, మరియు అధికారులను మచ్చిక చేసుకొని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎస్ పి ఎల్ యాజమాన్యం ఈ ప్రాంత ఖనిజ సంపదను, దోపిడీ చేస్తూ, బ్లాస్టింగ్ లతో, మండలం లోని, లక్ష్మిపురం, సర్వారం, కీతవారిగూడెం గ్రామాల ప్రజలను భయాందోళ్లనకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఆ క్రషర్ మిల్లు కు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకొని మిల్లు ను మూసి వేయించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ రోజు గరిడేపల్లి లో జరిగిన సిపిఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆయా గ్రామాలలో మిల్లు వారు చేసే బ్లాస్టింగ్ వలన, ఇండ్లు కూడా నెర్రలు బారి పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ కంపెనీ వెదజల్లే దుమ్ము దూలి కి పంట పొలాలు కూడా దెబ్బ తింటున్నాయి. ప్రజలు ఆ గాలి పీల్చటం వలన అనేక రకాల వ్యాధులకు గురి అవుచున్నారు. ఎస్ ఈ పి ఎల్ కంపెనీ అక్రమాల పై సిపిఐ ఆధ్వర్యంలో గతంలో నిరసనలు పోరాట కార్యక్రమాలు నిర్వహించాము. అధికారులు ఇప్పటికైనా ఎస్ ఈ పి ఎల్ అక్రమాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షన పోరాటాలు చేస్తామని తెలియ జేస్తున్నాము. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, చేవా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

- క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా..

-నృత్య ప్రదర్శన చేసిన చిన్నారిని అభినందించిన పల్లా

-ముగిసిన అండర్ -14 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, అక్షిత ప్రతినిధి:

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారు రాణించేలా ప్రోత్సహించా లని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని 13వార్డ్ ధర్మకంచ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్-14 బాలుర బాలికల విభాగంలో జరిగిన కబడ్డీ రాష్ట్ర స్థాయి ముగింపు పోటీల్లో ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు..ముందుగా విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు..క్రీడాకారులను కలిసి అభినందనలు తెలిపి విద్యార్థులతో కబడ్డీ ఆడారు..అనంతరం



ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. విద్యార్థు లు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు..క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి..అలాగే ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. జిల్లా నుంచి పోయే విద్యార్థులకు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. స్కూల్ కి సంబందించిన ఏ సమస్య ఉన్నా తెలియ చేయండి..స్కూల్ కి పెన్సింగ్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధిలతో కలిసి పరిశీలించి త్వరితగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు..ఎలాంటి సమస్యలు ఉన్నా తన సేవలను సద్వినియోగం చేసు కోవా లన్నారు..అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, ఎమ్మెల్యే పల్లా కి మెమోంటో అందజేసీ సన్మానం చేశారు. సంప్రదాయ నృత్య ప్రదర్శన చేసిన





చిన్నారితో పాటు విద్యార్థి నులను ఎమ్మెల్యే పల్లా అభినందిం చారు..అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు.

# ఎక్సైజ్ దాడులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణం రవీంద్రనగరలోని ఒక ఇంటిపై గురువారం ఎక్సయిజ్ అధికారులు దాడి జరిపి తనిఖీ నిర్వహించి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో గోవాలో తయారు చేసిన 750ఎంఎల్



బ్లెండర్ ప్రైడ్ విస్కీ 22 ఫుల్ బాటిళ్లు, 750ఎంఎల్ ఏంటి క్వటీ ఫుల్ బాటిళ్లు17, 750 సిగ్నేచర్ విస్కీ 4 ఫుల్ బాటిల్స్, 750ఎంఎల్ ఓల్డ్ మంక్ రమ్ 2 ఫుల్ బాటిల్స్ మొత్తం 45 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. గోవా నుండి అతి తక్కువ ధరకు తీసుకోచ్చి మిర్యాలగూడలో అధిక ధరలకు విక్రాయిస్తున్నారని ఆయన తెలిపారు. అధిక ధరలకు విక్రయస్తూ లాభాలను అర్జిస్తున్న పున్నా శివ, పున్నా రాకేష్ లపై కేసు నమోదు చేశామని, వారిలో పున్నా శివను అరెస్టు చేసి స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యూడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశించారని తెలిపారు. మరో నిందితుడు పున్నా రాకేష్ పరారిలో ఉన్నాడని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. దాడుల్లో ఎస్ఐలు డి. రామకృష్ణ, ఎస్కె పర్వీన్, లావణ్యలు, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# త్వరలోనే దేవాదాయ కమిటీల రద్దు...మంత్రి కొండ సురేఖ

ఉప్పల్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న అన్ని దేవాలయాల కమిటీలను రద్దు చేయనున్నట్టుగా మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు గురువారం మంత్రి కొండ సురేఖను కలిసి దేవాదాయ కమిటీల రద్దు, ఏళ్ల తరబడి ఒకే చోట పని చేస్తున్న ఈవోల గురించి వివరించడం జరిగింది. త్వరలోనే కమిటీల రద్దుతో పాటు ఈవోలకు స్థానచలనం ఉంటుందని మంత్రి సురేఖ ఈ సందర్భంగా





పేర్కొనడం జరిగింది. ఎవరైతే పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేశారో వారికి కాంగ్రెస్ పార్టీ ఉన్నతమైన పదవులను ఇచ్చి గౌరవిస్తుందన్నారు. దేవాదాయ కమిటీల రద్దు ఎలా తరబడి ఒకే చోట పనిచేస్తున్న ఈవోల స్థానం చేస్తానని మంత్రి కొండ సురేఖ పేర్కొనడం పట్ల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.


నీతిమంతుని జ్ఞాపకముచేసికొనుట ఆశీర్వాదకరము. సామెతలు - 10:7

విశ్వాస ప్రార్థన మందిర వ్యవస్థాపకులు

అపో॥ పి. జాన్ గారి

10వ జ్ఞాపకార్థ కూడిక

10TH MEMORIAL SERVICE



Apostle P. John

జననం : 01-01-1957

మరణం : 19-01-2014

19-01-2024 శుక్రవారం రోజున

ఉదయం 9-00 గం॥లకు



P. JOHN

Founder & Pastor

Lord Jesus Christ

Faith Prayer Church

(Jagathgirigutta, Hyd)

స్థలం :

విశ్వాస ప్రార్థన మందిరము

వెంకటేశ్వరనగర్, జగద్గిరిగుట్ట,

హైదరాబాద్-37.

ఇట్లు :

పి. తబిత జాన్ గారి కుటుంబం

మరియు


విశ్వాస ప్రార్థన సంఘ సభ్యులు

Cell : 7680917077, 8885313337, 9948116809, 8143632729, 9700212729, 9390531091, 7981365517

సుగంధతైలముకంటె మంచి పేరు మేలు, ఒకని జన్మ దినముకంటె మరణదినమే మేలు. ప్రసంగి - 7 :1


Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



వార్త 8లో




www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 19 జనవరి 2024 పేజీలు : 8


## ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా



**చేర్యాల,జనవరి 18 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ పట్టణంలోని కె పిఆర్ కాలనీలో గల ఖాళీ ప్రదేశాలలో వేసిన ప్లాస్టిక్ మరియు ఇతర చెత్త చెదారం కొంత మేరకు సప్పాయి సిబ్బంది ఏరి వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చేర్యాల మున్సిపల్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇకనుండి ప్రజలెవరూ కూడా ఖాళీ ప్రదేశాలలో చెత్త వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఖాళీ ప్రదేశాలలో చెత్త వేసినట్లైతే వారికీ జరిమానా విధించడం జరుగుతుంది అన్నారు.

## అక్షిత అక్షరం...
# ప్రజాయుధం

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్



వార్త 2లో



## వాహనదారులకు రోడ్డు సేఫ్టీ అవగాహన

వార్త 8లో




## నూతన ఆర్టీఏ కార్యాలయం ప్రారంభం

వార్త 8లో

## సఖి కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్ కుమార్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలోని వడ్లకొండ గ్రామంలో గల ఇరిగేషన్ క్వార్టర్స్లో ఉన్న సఖి కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న సఖి కేంద్ర భవనం ఈ నెల 26కల్లా పూర్తికావాలని అధికారులను ఆదేశించా




రు. అనంతరం కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడుతూ.. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకొని సిబ్బందికి సూచనలు చేశారు. వాటికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జె. జయంతి, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హుస్సేన్, సఖి కేంద్రం ఎన్జీవో ప్రెసిడెంట్ పరిమళ, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

## కూతబెట్టి.. ఆటఆడిన: ఎమ్మెల్యే పల్లా...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నిత్యం రాజకీయ కార్యకలాపాలతో బిజీ బిజీగా గడిపే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ -14 బాలుర బాలికల విభాగంలో జరిగిన కబడ్డీ రాష్ట్ర స్థాయి ముగింపు పోటీల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా కబడ్డీ..కబడ్డీ అంటూ కూతబెట్టి ఆట ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు...






## ఆలయాల్లో పేదలకు చీరల పంపిణి

వార్త 8లో



## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

వార్త 7లో

# అక్షిత అక్షరం... ప్రజాయుధం

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్











**కోదాడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు... ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాయుధంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు సాగుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తేప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం శాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందుతుందన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పరిపాలన సాగుతుందన్నారు. ప్రజల వద్దకు పరిపాలన యంత్రాంగాన్ని పంపించి కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రజలందరికి అందజేసే ప్రక్రియ శరవేగంగా సాగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికార పగ్గాలు చేపట్టిన వెనువెంటనే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ సదుపాయం, రూ. 10 లక్షల విలువైన ఆరోగ్య శ్రీ సదుపాయాలను కల్పించామన్నారు. మిగిలిన పథకాలను కూడా వంద రోజుల్లో చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు అవసరమైన ప్రచారంతోనే ప్రజలకు అవగాహన కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక కోదాడ స్టాఫ్ రిపోర్టర్ జూలూరు బసవయ్య, వేజండ్ల శివ, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కనగాల రాధాకృష్ణ, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పబ్బా గీతాదేవి, కొల్లా కోటిరెడ్డి, ఎస్కే షాబుద్దీన్, గంధం యాదగిరి, పాల్గొన్నారు.











# ఖమ్మం టిడిపి నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





ఖమ్మం/అక్షిత బ్యూరో :

నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం టిడీపి నగర కమిటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు తెలుగు జాతి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో మమేకమైన వ్యక్తి పేద ప్రజల ఆశాజ్యోతి రామారావు అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన ఆశయాల కోసం పనిచేస్తామని అన్ని పార్టీల నాయకులు ఆయన్ని గౌరవంగా ఆరాధిస్తున్నందుకు మన నాయకులు అందరూ గర్వపడి ఆయన ఆశయాల కోసం అడుగులు వేయాలని కోరారు. అనంతరం ఖమ్మం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి కాల్వ ఒడ్డు శ్రీనివాస నగర్ ప్రధాన కూడలిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య ఖమ్మం నగర అధ్యక్షులు వడ్డెం విజయ్ విజయ్ ప్యారిస్ వెంకన్న గుండె పిన్ని నాగేశ్వరావు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి నా గండ్ల మురళి కందిబండ నరసింహారావు మేకల సత్యవతి నల్లమల్ల రంజిత్ మునగపాటి సంపత్ తాళ్లూరి శ్రీనివాసరావు తలపనేని జయరాం పల్సం వెంకటేశ్వర్లు పెద్దినేని రామారావు నల్లమల్ల శ్రీనివాస్ ఎర్రం జేమ్స్ తాడిశెట్టి స్వాతి రంగిశెట్టి మంగమ్మ సౌలం లావణ్య ఝాన్సీ ఎస్ కెమెరా ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :



నేలకొండపల్లిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 28 వ వర్ధంతి నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరికట్ల కొండలరావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు పలు కార్యక్రమాలు చేశారు. రెండు రూపాయలకే రేషన్ బియ్యం మండల వ్యవస్థ బీసీలని చైతన్యవంతం చేయటం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమాస్ మల్లయ్య పావులూరి వెంకటేశ్వరరావు అక్కినేని నాగేశ్వరరావు సీతారాం బాబు సూర్పనేని రామకృష్ణ తాటికొండ నాగేశ్వరావు మీసం శ్రీనివాసరావు టిడిపి నాయకులు నూక హనుమంతరావు కార్యకర్తలు పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# టిడిపి ఆవిర్భావంతో బలహీనవర్గాలకు అవకాశం

### -ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ స్థానం సుస్థిరం



వరంగల్, అక్షిత బ్యూరో:

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బడుగు బలహీనవర్గాలకు రాజకీయ అవకాశాలు వచ్చాయని టిడిపి గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ లో 2001లో స్థాపించిన ఎన్టీఆర్ విగ్రహం వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అత్యంత ప్రాధాన్యత గలదని నాటి నుండి నేటి వరకు ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ, మహిళ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన ఎన్టీఆర్ వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించాడని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి 14వ డివిజన్ బీసీ సెల్ కార్యదర్శి ముంద్రాతి శరత్ బాబు, సీనియర్ నాయకులు లాసాని నర్సింగరావు, ఎన్టీఆర్ అభిమాన సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్, ఎన్టీఆర్ నగర్ గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

వరంగల్, అక్షిత బ్యూరో:



వరంగల్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులు చేస్తామని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బల్దియా పరిధి వరంగల్ ప్రాంతం లోని ఫోర్ట్ రోడ్ ప్రాంతం లోని విద్యానగర్ కాలనీ బృందావన్ పబ్లిక్ స్కూల్ వద్ద రంగశాయి పేట లోని శ్రీ సాయి నగర్, నాగేంద్ర నగర్ ఫేజ్-2 ప్రాంతం, కరీమాబాద్ బండి వారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలోనిర్మించిన సి సి రోడ్ల కు చెందిన బిల్లుల చెల్లింపు కోసం కమీషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ టెండర్ నిబంధనలకు లోబడి అభివృద్ధి పనులను చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల్లో నిబద్దత లేకుంటే బిల్లులో కోత విధించడం జరుగుతుందని,కాలనీల్లో పర్యటించే క్రమం లో రంగశాయి పేట ప్రాంతం లో రోడ్డు పై గృహ నిర్మాణ వ్యర్థాలను రోడ్డు పై ఉంచిన యజమానికి పెనాల్టీ విధించాలని, నాగేంద్ర నగర్ కాలనీ లో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి అనుమతి ఉందో లేదో పరిశీలించాలని,పొడి చెత్తను కాల్చడానికి వీలులేదని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా రాజేష్, ఈ ఈ శ్రీనివాస్,డి ఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏ ఈ లు మోజామిల్, హబీబ్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులుగా విద్య వెంకట్

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

సమాజానికి సేవలు అందించాలన్న సదుద్దేశంతో 1976 లో ప్రజా ఆలోచన వేదిక స్థాపించడం జరిగింది. ప్రజాలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గా ఉన్న నేను ప్రజల్లో సామాజిక స్పృహను పెంపొందించేందుకు కృషి చేస్తూ సమాజంలో నెలకొన్న అసమానతలు రూపుమాపడానికి కృషి చేయడం జరుగుతుంది. రాజ్యాంగానికి లోబడి చట్ట ప్రకారం కార్యక్రమాలు చేస్తూ ప్రజా ఆలోచన వేదిక నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజల పక్షాన నిలబడింది. నీతి నిజాయితీ ధర్మం ను కాపాడేందుకు నిరంతరం సేవలందిస్తుంది ప్రజాలోచని వేదిక. బాధ్యత గల వ్యక్తులను గౌరవిస్తూ మున్సిపల్ కార్మికుల నుండి సమాజానికి సేవలందిస్తూ ప్రజా సమస్యల పట్ల ఆదర్శ సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులను సన్మానం చేసింది. ప్రజలకు సేవలు అందించే రాజకీయ నాయకులను ప్రోత్సహిస్తూ పౌరుల్లో బాధ్యత పెంచేందుకు కృషి చేస్తూ అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు కృషి చేస్తుంది ప్రజా ఆలోచన వేదిక. వయోభారం వల్ల ప్రజాలోచన వేదిక సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నాను. విద్య వెంకట్ (సీనియర్ జర్నలిస్టు)ను ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులుగా నియమించడం జరిగింది. భవిష్యత్తు ప్రజా ఆలోచన వేదిక కార్యక్రమాలు విద్య వెంకట్ నిర్వహిస్తారు.



# జనవరి 19న జరిగే కార్మిక, కర్షక ఐక్యత సదస్సును జయప్రదం చేయండి

## సిఐటియు, వ్య కాస నేతల పిలుపు,

**సూర్యాపేట/అక్షిత ప్రతినిధి :**




ఈనెల 19న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగే కార్మిక, కర్షక ఐక్యత జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1982లో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆనాటి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె చేయడం జరిగిందని,సమ్మె పట్ల తమిళనాడు ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించి పదిమంది కార్మికులను పొట్టన పెట్టుకున్నదని విమర్శించారు. ఈ సమ్మె పోరాట స్పూర్తిగా ప్రతి సంవత్సరం జనవరి 19న కార్మిక,కర్షక దినంగా పాటించాలని సంఘాలు పిలుపునిచ్చాయని అందులో భాగంగా ఈనెల 19న సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూడు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక ఐక్యత జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ జిల్లా సదస్సుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలి: జిల్లా విద్యాశాఖ అధికారి

**అక్షిత, చిట్యాల :**



అన్ని పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆదేశించారు. గురువారం చిట్యాల పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం గణిత ప్రక్రియలు సులువుగా విద్యార్థులు చేసేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు లక్ష్య కార్యక్రమాన్ని అమలు చేసి 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఉన్నతి కార్యక్రమం కార్యక్రమం అమలుపట్ల పలు సూచనలు చేశారు. అలాగే అనంతరం భవిత కేంద్రం సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రేమానురాగాలు చూపాలని సూచించారు. మధ్యాహ్న భోజనం అమలుపై పాఠశాల ఉపాధ్యాయులను, భోజన సిబ్బందిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కరుణాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. స్లేవమ్మ భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఏ.గీత తదితరులు పాల్గొన్నారు...

# ఎంపిఎల్ మరియు స్పాంజ్ కంపెనీ ముందు ఉద్రిక్తత

**అక్షిత, చిట్యాల :**

ఎంపీఎల్ మరియు స్పాంజ్ ఐరన్ కంపెనీ విస్తరణకు సంబంధించి శుక్రవారం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని వెలిమినేడు గ్రామ ప్రజలు ఎంపిఎల్ కంపెనీ ముందు నిరసన వ్యక్తం చేస్తూ గురువారం ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను అడ్డుకున్నారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పరిస్థితులు ఒకసారిగా ఉద్రిక్తంగా మారాయి. వేలిమినేడు గ్రామస్తులు కంపెనీ మాకొద్దంటూ వెంటనే నిలుపుదల చేయాలని నినాదాలు చేస్తూ కంపెనీ ముందు బైఠాయించారు. అంతలోనే నల్గొండ డి.ఎస్.పి ఆధ్వర్యంలో అక్కడికి పోలీసులు చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి శాంతింప చేసే ప్రయత్నం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాభిప్రాయ సేకరణ జరగనివ్వమని గ్రామస్తులు హెచ్చరించారు. ప్రాణాలైనా వదులుకుంటాం కానీ కంపెనీ విస్తరణ జరగనివ్వమని నినాదాలు చేస్తూ కంపెనీ ముందు బైఠాయించడంతో పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. దీంతో డిఎస్పి రంగంలోకి దిగి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా కంపెనీలు ఏర్పాటు జరగదని వారి అభిష్టం మేరకే కంపెనీలు ఏర్పాటు జరుగుతుందని గ్రామస్తులను సముదాయించారు. దాంతో గ్రామస్తులు శాంతించారు..



# బియ్యం లబ్ధిదారులకు చేరాలి

**- వీటితో అక్రమ వ్యాపారం చేస్తే యాక్ట్ తప్పదు**

**రాహుల్ హెగ్డే. ఎస్పీ**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**



ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం, ఉద్దేశ్యంతో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం ను అందిస్తుంది. ఇవి లబ్ధిదారులకు చేరాలి.వీటి పంపిణీలో అక్రమాలకు పాల్పడ్డా, అక్రమ మార్గంలో అమ్మకాలకు నిర్వహించిన, రీసైక్లింగ్ చేసినా అలాంటి వాటిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, పి.డి చట్టం సైతం నమోదు చేస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరించారు. అక్రమ రవాణాను క్షేత్ర స్థాయిలో అరికట్టడానికి సంభందిత అధికారులతో సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాము. వ్యవస్థ బియ్యం అందించే మిల్లర్లపై, అంతరాష్ట్ర ట్రాన్స్పోర్ట్ పై పోలీస్ నిఘా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ రేషన్ డీలర్లు, మిల్లర్లు బాధ్యతగా పని చేయాలి తెలిపినారు. ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని లబ్ధిదారుల నుండి తక్కువదరకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్ నందు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నది. దీనిపై రేషన్ డీలర్లు, మిల్లర్లపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచాం. అక్రమార్కులపై కటినంగా వ్యవహరిస్తామని అన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. సమాచార వనరులు బలోపేతం చేయబడ్డాయి, అంతరాష్ట్ర బార్డర్ పరిసర ప్రాంతంపై ప్రత్యేక నిఘా పెట్టాము, ఇక్కడ అక్రమ వ్యాపారం, అక్రమ రవాణా జరగకుండా నిర్మూలించడం పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగినది అన్నారు. అక్రమ వ్యాపారాలు, అసాంఘిక చర్యలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజల నుండి ఫిర్యాదులు, సమాచారం వస్తుంది.పోలీసు సిబ్బంది సమాచారాన్ని సేకరించాలి, వ్యాపారం చేసేవారు ఎలాంటి వారు ఉన్నా వారిపై కటినమైన చర్యలు తీసుకోవాలి అని సిబ్బందిని అదికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగించిన %్రాణ% యాక్ట్ చట్టం నమోదు చేస్తాము అని ఎస్పీ హెచ్చరించారు.

# అక్షిత దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అక్షిత అక్షరం... ప్రజాపక్షంలా పరిడవిల్లుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను అక్షిత రిపోర్టర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, నర్సింగ్ రావు,దుర్గారావు,సీనియర్ జర్నలిస్టులు ఆర్కే దయాసాగర్, శ్రీనివాస్ రెడ్డి, యాకయ్య, లక్ష్మణ్ ప్రసాద్, కొండల్ రెడ్డి,రాము, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని ఉద్యమంలా నిర్వహించాలి...మురళీధర్ రావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర బిజెపి వ్యవహారాల ఇంచార్జ్ మురళీధర్ రావు పిలుపునిచ్చారు. గురువారం కూకట్ పల్లి స్వఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో అసెంబ్లీ పరిధిలోని కేపిహెచ్బి రోడ్ నెంబర్-3 శివాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్ రావుకి కాంతారావు ఘనస్వాగతం పలికిన బిజెపి శ్రేణులు, స్వచ్ఛ అభియాన్ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పీవీ శ్రీరమణ ఇరువురికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మురళిధర్ రావు మాట్లాడుతూ 500 ఏళ్ల పోరాటం తర్వాత జనవరి 22న రామమందిరాన్ని పునః నిర్మాణం చేసుకోవడం శుభసూచకమని రామజన్మభూమి అయోధ్యలో భవ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముందు భారతదేశంలోని అన్ని ఆలయాలు పరిశుభ్రంగా ఉండాలని, మకర సంక్రాంతి నుండి జనవరి 22 వరకు ఈ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టాలన్న మోదీ దేశప్రజలను కోరారు, మోది పిలుపును కూకట్పల్లి స్వఛభారత్ అభియాన్ సంస్థ ఆచరణలో పెట్టడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వఛభారత్ అభియాన్ కమిటీ సభ్యులు వినోద్, రవి, సూరిబాబు,ఆర్ఎస్ఎస్, విహెచ్పి సభ్యులు,హిందూ బంధువులు,కాలనీవాసులు, ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన యువత స్పెషల్ క్యాంపెయినింగ్ డేస్ ను సద్వినియోగం చేసుకోవాలి.

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**




భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2024 పై స్పెషల్ క్యా%శీ%పైన్ డేస్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించ బడినందున బూత్ లెవల్ అధికారులు తేదీ 20.1.2024, 21.1.2024 రెండు రోజులు ఆయా పోలింగ్ కేంద్రాలలో సంబంధిత ఫారం లతో ఉదయం 10.00 గంటల నుండి అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత తేదీ. 1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఓటరుగా నమోదు కానీ వారు, ఓటరు జాబితాలో పేరు అలాగే చిరునామా తదితర సవరణల అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా శాసన సభా నియోజక వర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరియొక కేంద్రంనకు మార్పు , ఇతర శాసన సభా నియోజక మార్పిడి పై అబ్యంతరాల దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేములపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**

తెలుగుదేశంపార్టీవ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను గురువారంవేములపల్లిమండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ జడ రాములుయాదవ్ అధ్వర్యంలోఘనంగానిర్వహించారు. ఈ సందర్బంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణిచేశారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన తెలుగు వెలుగు స్వర్గీయ నందమూరి తారక రామరావు అనికొనియాడారు. పటేల్ పట్వారి వ్యవస్థలను రూపుమాపిన నందమూరి తారకరామారావు బడగు బలహీన మైనార్టీ వర్గాలకు చట్టసభలలోఉండేలా ప్రోత్సాహించిన ఆయన జీవితం అదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల అధ్యక్షుడు జయరాంచారి, నాయకులు గుండెబోయిన మల్లయ్యయాదవ్ ,దైద రాజు, కట్టా అనంతరెడ్డి వలపట్ల రమేష్, జడ మల్లేష్ యాదవ్,జక్కుల సాంబయ్య చిలకల నాగయ్య, కట్టబోయిన శంకర్, బాలకృష్ణ ,గంగుల వెంకన్న ,శ్రీకాంత్, తోపాటు ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 20న రాష్ట్ర పంబాల సంఘం ద్వితీయ వార్షికోత్సవ మహాసభ



**చేర్యాల,జనవరి 18 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పంబాల సంఘం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ద్వితీయ వార్షిక మహాసభ ఈనెల 20న చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో జరుగుతుందని సంఘ ఉపాధ్యక్షుడు కాటం వెంకటేష్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరవుతున్నారని, కావున సిద్దిపేట,జనగాం, యాదాద్రి జిల్లాల నుండి పంబాల కుల బాంధవులందరూ భారీగా తరలి ఈ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సంఘ సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు. అలాగే మన సంఘం యొక్క సమస్యల సాధనకు అందరూ సంఘటితంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల రంజిత్, సుద్దాల శ్రీకాంత్, గడ్డం శ్యామ్, సుద్దాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల నేలకొండపల్లి బాలురు -1 జలగం నగర్, ఖమ్మం రూరల్ (మం) నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరము ప్రవేశాలకు మరియు 6, 7, 8 తరగతులలో మిగిలిపోయిన బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీకి (మైనారిటీ విద్యార్థులకు మాత్రమే) ప్రిన్సిపాల్ ఎల్. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 5 వ తరగతిలో మైనారిటీ - 60 సీట్లు నాన్ మైనారిటీ 20 సీట్లు. ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంఈసీ, సీఈసి). మైనారిటీ - 60 సీట్లు నాన్ మైనారిటీ 20 సీట్లు 6 వ తరగతిలో 25 బ్యాక్ లాగ్ ఖాళీలు 7వ తరగతిలో 20 బ్యాక్ లాగ్ ఖాళీలు 8 వ తరగతిలో 08 బ్యాక్ లాగ్ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. బ్యాక్ లాగ్ ఖాళీలు మైనారిటీ విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు జనవరి 18 వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేది లోపు ట్రెమిస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ లోని తమ పాఠశాల యందు సంప్రదించగలరని తెలిపారు.



# తిరుమలాయపాలెంలో కొండబాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రం లో తెలుగుదేశం వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28 వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు వారు పెట్టిన సంక్షేమ కార్యక్రమాలైన రెండు రూపాయలకి కిలోబియ్యం జనతా వస్త్రాలు రైతుకు 50 రూపాయలకి విద్యుత్తు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు తదితర ఎన్నోకార్యక్రమాలని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నామా ప్రసాద్ కార్యదర్శి ఇస్లావత్ ప్రసాద్ మల్లీడి భాగ్యమ్మ మల్లీడి నాగేశ్వరరావు ఆలశ్యం హరీష్ బొల్లికొండ హనుమంతు గొర్రేపాటి



క్రిష్ణమోహన్ పుసులూరి రమేష్ వుయ్యాల వుపేందర్ రమేష్ శేట్ మల్లీడి రమేష్ కిలారు ఉపేందర్ వీరెల్లి శ్రావణ్ గడిపూడి రాజేష్ రమావత్ శ్రీనివాస్ వంగవీటి క్రిష్ణమూర్తి నామా ప్రభాకర్ రేపాకుల ఏసయ్యా గుంటివెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు దినోత్సవం సందర్బంగా ముగ్గుల పోటీలు.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:



25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ సందర్బంగా ఈ నెల 22, 23 తేదీలలో మండల స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించాలని అలాగే నియోజక వర్గాల వారీగా బి.ఎల్.ఓలు, స్థానిక ఉద్యోగులకు కబడ్డీ పోటీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పాత్రలతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ వారికి నగదు బహుమతులు అందచేస్తాని కలెక్టర్ అన్నారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమా లకు మండల, నియోజక వర్గాల అధికారులు తప్పక హాజరు కావాలని సూచించారు. అదేవిదంగా వరంగల్, ఖమ్మం, నల్గొం డ పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో అన్ని మండలాల తహశీల్దార్లు ఓటరుగా నమోదు కావాలని అలాగే మండలాల్లో అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరు నమోదు చేయించాలని సబందిత అధికారులను ఆదేశించారు.

# జనవరి 22న అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట: మంచాల రవీందర్

జనగామ, అక్షిత ప్రతినిధి:



జనవరి 22న అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విద్యార్థులు ఉద్యోగస్తులు వీక్షించడానికి తగిన ఏర్పాట్లు చేసి అందరూ ప్రతిష్ట కార్యక్రమాన్ని చూసే విధంగా చూడాలని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య గారిని డి ఈ వో రాము గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే అన్ని దేవాలయంలో భక్తులు చూసే విధంగా ఏర్పాటు చేయాలని, దేవాలయాల కమిటీలకు విజ్ఞప్తి చేస్తున్నాం. హిందూ ధార్మిక సంస్థలు కుల సంఘాలు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. లేనిపక్షంలో సెలవుగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్, నాయకులు మేక బాల సిద్ధయ్య, దొంతుల శేఖర్, గుజ్జుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సమాజానికి ఆదర్శనీయుడు ఎన్టీఆర్

## -అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి జిల్లా అధ్యక్షులు రామనాథం, ఎన్టీఆర్ వీరాభిమాని పులిపాటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని వైరా రోడ్ లో గల ఇందిరానగర్ సెంటర్లోతెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర ఇందిరానగర్ రోటరీనగర్ కమిటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 28 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాదం ఎన్టీఆర్ వీరాభిమాని రాష్ట్ర తెలుగు విద్యార్థి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులిపాటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ లు హాజరై నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించి ఎన్టీఆర్ ప్రజలకు అందించిన సేవలు రాజకీయాలలో బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కలిపించిన ఘనత ఎన్టీఆర్ దే అని అన్నారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఎన్టీఆర్ ప్రజల మనిషిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అందించిన సేవలకు భారతరత్న పురస్కారాన్ని ఇవ్వాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావ జట్ల శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ తెలుగు మహిళా అధికార ప్రధినిది చుండూరు రాజరాజేశ్వరి ఉప్పెర్ల వెంకటేశ్వర్లు గడిపూడి వెంకటేశ్వర్లు మురుకొండ కిషన్ రావు, రాయల కోటేశ్వరరావు కొలికొండ సురేష్ పద్మనాబుల నారాయణరావు పాలడుగు క్రిష్ణప్రసాద్ రాయల వెంకటరామారావు తాళ్లూరి ప్రవీణ్ చావా అజయ్ నల్లమోతు సత్యనారాయణ బొల్లికొండ హనుమంతు కర్ణాటి అశ్వనీకుమార్ బండారుపల్లి కామేశ్వర్రావు చావా రామారావు జిల్లా నగర వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాంపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

## - వృద్ధులకి పండ్లు పంపిణీ
## - మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండలం కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశంపార్టీ నాంపల్లి మండలం అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సపొందుతూన్న వృద్దులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. తరువాత వారు మాట్లాడుతూ తెలుగుజాతికి వన్నె తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ మహెూన్నత గొప్ప వ్యక్తి కళా రంగానికి మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చేసిన సేవలు మరువలేనివి ఇలాంటి గొప్ప వ్యక్తులు ప్రజల మదిలో ఎప్పుడు గుర్తుంటారని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, తెలుగు యువత అధ్యక్షులు దానబోయిన నరేష్, టౌన్ ప్రెసిడెంట్ దానబోయిన వెంకటయ్య, కార్యకర్తలు బ్రహ్మచారి ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని మాల మహానాడు నాయకుల నిరసన

**చేర్యాల,జనవరి 18 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని నిరసన తెలిపినారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ! జాతీయ మాల మహానాడు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నగారికి అగ్రవర్ణాల కుట్రలు చేయడం పరిపాటిగా మారింది. అన్ని వర్గాలకు ముఖ్యంగా దళితులకు తీరని అన్యాయం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి గద్దె ధించి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ రాష్ట్రంలో నేను క్షమాపణ చెప్పాలంటే ఒకే ఒక్కరికి అది అద్దంకి దయాకర్ కు మాత్రమే అని బహిరంగంగా ప్రకటించడం. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవాన్ని ప్రశంసిస్తూ తెలంగాణ మాల మహానాడు తరుపున గౌరవిస్తూ, అదే విధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో రెడ్డి సామాజిక వర్గం సీనియర్ నాయకులందరూ కలిసి కుట్ర పన్ని మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం, రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ పదవి ఇచ్చినట్టే ఇచ్చి గంటల వ్యవధుల్లోనే రద్దు చేయడం మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ పునరాలోచించి అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి వర్గంలో చోటు కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. లేనిచో రాబోయే రోజుల్లో శాంతియుతంగా నిరసనలు మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి మేడిపల్లి నరసింహ, డివిజన్ అధ్యక్షుడు చింతల విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగస్తులు గుస్క రామదాసు, పుట్ట యాదయ్య ,బుట్టి భాగయ్య , చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు పాకనాటి భాస్కర్, కల్లాటి సదేవులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి కేవీకే లో పట్టు రైతులకు నైపుణ్యత శిక్షణ కార్యక్రమం ప్రారంభం.




**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో పట్టు పురుగుల పెంపకం చేపడుతున్న మరియు సెరికల్చర్ పై ఆసక్తి గల రైతులకు కేవీకే గడ్డిపల్లిలో మూడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని కేంద్రియ పట్టు పరిశోధనా కేంద్రం, రీజినల్ రీసెర్చ్ సెంటర్, ములుగు వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ డి నరేశ్ తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ యస్ వీర కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, సూర్యాపేట జిల్లా వారు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంట సాగు చేయడానికి మల్బరీ ఎంతో అనుకూలంగా ఉంటుందని మరియు అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు. అలాగే పట్టు ఉత్పత్తి మార్కెటింగ్ అంశాల పై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పట్టు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా తగు సహకారం అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డా ఎం వినోద్ యాదవ్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మాట్లాడుతూ మన దేశంలో పట్టు ఉత్పత్తి 36 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయితే డిమాండ్ మాత్రం 60 వేల టన్నులు ఉన్నదని అన్నారు. కావున పట్టు పురుగుల సగు చేసుకున్నట్లైతే రైతులు అధిక లాభాలు పొందవచ్చు. ఈ కార్యక్రమంలో కేవీకే పట్టు పరిశ్రమ విభాగం శాస్త్రవేత్త డాఎం టీ మాధురి మాట్లాడుతూ పట్టు సాగులో చేపట్టవలసిన మెలకువల గురుంచి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాఎం రాఘవేందర్ మరియు తుయామని, టెక్నికల్ ఆఫీసర్స్, కేవీకే శాస్త్రవేత్తలు ఏ కిరణ్, డి ఆదర్శ్, యన్ సుగంధి ల తో పాటు 45 మంది రైతులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు నేనున్నా..!! మీరే నా బలం,బలగం... మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో**

ప్రతీ కార్యకర్తకు అభయం ఇస్తున్నా..కంటికి రెప్పలా కాపాడుకుంటా.విస్తృతంగా బూత్ స్థాయి సమీక్షలు.సమయాన్ని బట్టిరోజు మూడు లేదా నాలుగు బూతుల్లో సమావేశాలు..ప్రతీ కార్యకర్త అభిప్రాయాన్ని స్వీకరిస్తాం.ఓటమితో కృంగిపోవద్దు. నేను పార్టీ అండగా ఉంటుందనీ..పార్టీ బలోపేతానికి కృషి చేద్దానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. అన్నారు. ప్రతీ కార్యకర్త అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని మాజీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బూత్ స్థాయి సమీక్ష సమావేశాలను ఈ రోజు ప్రారంభించారు.18 వ డివిజన్ 141 వ బూత్ లో కార్యకర్తలతో సమీక్ష చేపట్టారు..పార్టీ నిర్మాణం,కార్యక్రమాలపై కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ పార్టీ ఓటమి బాదించినా తిరిగి పుంజుకునేందుకు మనమంతా కృషి చేయాలన్నారు..తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు గార్లు పార్టీ బలోపేతానికి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని,పార్టీ మేము మీకు అండగా ఉంటామన్నారు..రాష్ట్రంలో,నియోజకవర్గంలో అద్భుతంగా అభివృద్ధి చేసాం..ప్రజా తీర్పును గౌరవిస్తూ పార్టీ నిర్మాణంతో పాటు ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ పోషిస్తుందన్నారు..ప్రతీ కార్యకర్త అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని,ప్రతీ కార్యకర్తకు తాను,పార్టీ అండగా నిలుస్తుందన్నారు.ప్రతీ కార్యకర్తకు అభయమిస్తున్నా,మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాను,మీ ప్రతీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు.నియోజకవర్గంలో సమయాన్ని బట్టి రోజు మూడు లేదా నాలుగు బూత్ ల సమీక్షలు ఉంటాయని,పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు.



# ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డ్ ప్రధానం చేయాలి

## -బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



నందమూరి తారకరామారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డ్ ను ప్రధానం చేయాలనిబిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులుఅఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులుచింతనిప్పు కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఇల్లందు రోడ్డు లో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగాఎన్టీఆర్ విగ్రహం కుకృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయుడని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచి అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

## -తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

రేషన్ డీలర్లు సమయపాలన పాటించి వినియోగదారులకు అందుబాటులోఉండాలని మండల తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోనితహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రేషన్,వ్యవస్థనుపారదర్శకంగా ఉంచేందుకు రేషన్ డీలర్లు సమయ పాలన పాటించి వినియోగ దారులకు అందుబాటులో ఉండాలన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్నప్రతిఒక్కరూ తప్పకుండా ఈకేవైసీ చేసుకోవాలని స్పష్టంచేశారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ మీ సమీ పంలో ఉన్న రేషన్ షాపుల్లో ఈ కేవైసీ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్బంగా డీలర్ల ఆతరైజేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు మహేందర్ రెడ్డి ,స్పందన రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ జైపాల్ రెడ్డి, రేషన్ డీలర్లు సుధాకర్ రెడ్డి వెంకటయ్య , సతీష్ రెడ్డి,కృష్ణమూర్తి పిచ్చయ్య, పాండురంగయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి ఎన్టీఆర్.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

కొన్ని వర్గాల చేతిలోనే ఉన్న అధికారాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ వర్గాలకు అందించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలో నెంబర్ వన్ గా , రాజకీయరంగంలోనూ నెంబర్ వన్ గా నిలిచిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కీర్తించారు. నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 30 రూపాయల పింఛన్ ని నేటి పాలకులు పెంచుకోవచ్చిన విషయాన్ని ప్రజానీకం గుర్తించాలన్నారు. ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి అన్నగా పిలిపించుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని అందలం ఎక్కించాడన్నారు.

# వాహనదారులకు రోడ్డు సేఫ్టీ అవగాహన

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో వాహనదారులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకన్న, ఎస్సై రణధీర్, ఆర్ఎస్ఐలు పూర్ణచందర్, శ్రవణ్ , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి



**కోదాడ అక్షిత ప్రతినిధి**

స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనపనేని కృష్ణరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయము సమీపంలో గల ఎన్టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన యువపురుషుడు సంక్షేమాన్ని అభివృద్ధిని భారతదేశంలో ముందు వరుసలో ఉంచి సూపించిన వ్యక్తి మహానుభావుడు ఎన్టీ రామారావు అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు సాతులూరి గురవయ్య నల్లగొండ పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి గుండు నాగేశ్వరరావు పట్టణ ఉపాధ్యక్షులు మైకు నాగులు గౌని శ్రీనివాస్ గౌడ్ చిలుకూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ సైదులు గద్దే మురళి చింతల కొండలు గద్దె అప్పారావు తుంకోజు రంగాచారి ఎస్కే మస్తాన్ దేవవరం జనార్దన్ రెడ్డి ఏలూగురి మణికంఠ ఏలుగూరి వీరబాబు పెంద్రాతి సైదులు కుర్ర పిడతల వెంకన్న ఎస్కే సిద్దా సాహెబ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# నూతన ఆర్టిఏ కార్యాలయం ప్రారంభం

**తుర్కయంజల్ అక్షిత ప్రతినిధి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ లో రామోజీ ఫౌండేషన్ వారు నిర్మించిన నూతన ఆర్టిఏ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి.. మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శామల తదితరులు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నట సార్వభౌమ, మాజీ సిఎం నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణ ఆర్టీసీ బస్టాండ్ ముందున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. మాజీ జడ్పీ చైర్మన్ సిడి రవికుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సంక్షేమ పథకాల సృష్టికర్త అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పనిచేసిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ తెలుగు రాష్ట్రాలలో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాన్నారు. బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల పెన్నిధిగా నిలిచారని, ఆయన సేవలుచిరస్మరణీయమన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంగరాల మట్టయ్య, తుంగపాడు మాజీ సర్పంచ్ చిలుకూరు సత్యనారాయణ, నాగార్జునసాగర్ టిడిపి ఇన్చార్జ్ మువ్వ అరుణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పాదూరి ప్రసాద్, ముక్కాపాటీ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, కమ్మ సంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమాన సంఘల నాయకులు వి చలపతిరావు, టిడిపి మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ వడ్డేబోయిన శ్రీనివాస్, జడ రాములు యాదవ్, జె.రాములుయాదవ్ , కె.రామలింగయ్య యాదవ్, చల్ల వెంకన్న, మాన్యనాయక్, సైదా నాయక్, తిరందాసు విష్ణు, పి.లక్ష్మినారాయణ, రామఅవతారం, కె. గోపాలకృష్ణ, బిఆర్ఎస్ నేత సాధినేని శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబా, మండల కన్వినర్ చిలకల వెంకన్న , పిఎన్టియుసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర దళిత అధికార ప్రతినిధి నూకపంగు కాశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్, నాగేందర్, గణేష్, మేక అంజి, ఏచూరి అనంతరాములు, పోట్ల శంకరావు, వెంకటేశ్వర్లు, జి.ప్రభాకర్, పాల్గొన్నారు.

# ఆలయాల్లో పేదలకు చీరల పంపిణీ

## అన్నదాన కార్యక్రమం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్ఫూర్తితో పులి మేడు ఆశ్రమం గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న దానం, చీరల పంపిణి కార్యక్రమం చేపట్టారు. గురువారం కేరళ లోని త్రివేంద్ర%శీ%లో గల అనంత పద్మ నాధుడు, తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం, మధురైలోని మధుర మీనాక్షి, అరుణాల చలం, తిరుపతి పద్మావతి టెంపుల్ తదితర ప్రాంతాల్లో చీరలు, అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక వేత్తగా ఆయన చేపట్టిన అనేక సేవా కార్యక్రమాల గురించి మాట్లాడుతూ బిఎల్ఆర్ శ్రీ శ్రీనివాస కళ్యాణం శుభమస్తు కార్యక్రమంలో కొన్ని వేలమంది దంపతులకు మ్యారేజ్ కిట్ల అందజేయడం జరిగిందని అదేవిధంగా ఆయన శాసన సభ్యులుగా ఎన్నికైన తర్వాత పుష్పగుచ్ఛాలు శాలువాలతో నాకు సన్మానం చేయరాదని నోటు పుస్తకాలు తెస్తే చాలునని పుస్తకాలన్నింటినీ జనవరి 26న ప్రభు ప్రతి ప్రభుత్వ పారశాలలోని విద్యార్థులకు అందించే బాధ్యతను మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ తీసుకుంటారని చెప్పడం యువతకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని, ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, అయ్యప్ప స్వామి ఎల్లప్పుడూ తోడుండి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సిరిసంపదలు కీర్తి ప్రతిష్టలు ఇవ్వాలని, పులిమేడు ఆశ్రమం స్వాముల ద్వారా ఆ దేవుడిని వేడుకుంటున్నామన్నారు.



కార్యక్రమంలో పులిమేడు ఆశ్రమ గురు స్వాములు గోదాల జానకి రాంరెడ్డి, దేశిడి కిషోర్రెడ్డి, అనంతసాయి, యాది రెడ్డి, తాళ్ల వెంకట్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, రాజా, రంగారావు, ఆంజనేయులు, దేవే%శీ%ధర్రెడ్డి నరేష్, రాము, నవీన్, దినేష్, కుప్పాల శ్రీనివా్రసావు, డప్పు శ్రీనివాస్, కొండల్, నరేందర్, నూకల సతీ్రషెడ్డి. నాగిరెడ్డి. కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

